జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 15 నవంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 248 పేజీలు: 12 వెల: రూ.3 RNI No : TELTEL/2008/24799

వరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: షష్ఠి - 26:02:52 వరకు నక్షత్రంఉత్తరాషాఢ - 23:29:28 వరకు కరణంకౌలవ - 12:45:43 వరకు, తైతిల - 26:02:52 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - నిండా రాత్రి వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

రామ్‌లీలా మైదానంలో సభలకు కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, నవంబర్ 14(ప్రజాజ్యోతి): ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్‌లో సభలు నిర్వహించాలనుకునే వారికి ఢిల్లీ పోలీసులు షాక్ ఇచ్చారు. ఇకపై రామ్ లీలా మైదాన్‌లో నిర్వహించే సభలు, నిరసన కార్యక్రమాలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు కొత్త మార్గదర్శకాలను ప్రతిపాదించారు. ఈ మూదానంలో జరిగే కార్యక్రమాలకు గరిష్టంగా 50 వేల మందిని మాత్రమే

మిగతా 2లో..

చర్లపల్లి కారాగారంలో ప్రభుత్వ ఐటీఐ

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): ఖైదీల నైపుణ్యాభివృద్ధి, పునరావాసం దిశగా తెలంగాణ జైళ్ల శాఖ కీలక అడుగు వేసింది. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను ఏర్పాటు చేసింది. జైళ్ల శాఖ పరిధిలో తొలిసారిగా ప్రభుత్వ ఐటీఐని ఏర్పాటు చేయడం విశేషం. దీని ద్వారా ఖైదీలు జైలు ప్రాంగణంలోనే

మిగతా 2లో..

ఫాసిస్టు శక్తులను తరిమికొడతాం..



- అన్నీ తమకే తెలుసనుకునే వారే ఫాసిస్టులు
- నిర్వీర్యమవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థలు
- ప్రతినిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది
- దశాబ్ద కాలంలో 11రెట్లు పెరిగిన బీజేపీ ఆస్తులు
- ఎవరూ పోటీ పడలేని ఆర్థిక శక్తిగా మారింది
- మీడియా మొత్తం మోడీ గుప్పిట్లోకి వెళ్లిపోయాయి
- ప్రతిపక్షాలకు కనీస మద్దతు ఇవ్వని మీడియా
- 2014 ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ ధ్వంసం
- అలాంటి ఎన్నికలు గతంలో ఎప్పుడూ చూడలే
- ఏ రంగంలో చూసినా అదానీ పెట్టుబడులే..
- ప్రజాస్వామ్యం దిశగా కాంగ్రెస్ పార్టీ పోరాటం
- హైదరాబాద్ వేదికగా రాహుల్ గాంధీ పిలుపు
- భారత్ సమ్మిట్' ముగింపు సభకు హాజరు
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏకమవుదాం
- అందరం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
- అందరికీ ఓటు హక్కు ఉండాలదే మా కోరిక
- సామాన్యుల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి
- తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదు..
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- సమ్మిట్ ముగింపు సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్ వేదికగా జరిగిన అంతర్జాతీయ 'భారత్ సమ్మిట్-2026' ముగింపు సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విద్వేష రాజకీయాలను ప్రేమతోనే జయిస్తామంటూ బీజేపీపై ధ్వజమెత్తారు. ముందుగా సదస్సుకు హాజరుకావాల్సిన నార్వే జర్నలిస్ట్ హెల్లీ లింగ్ స్వెండ్‌సెన్‌తో పాటు వంద మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధుల వీసాలను కేంద్రం చివరి నిమిషంలో రద్దు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రధాని మోదీ ఓస్లో పర్యటనలో ప్రశ్నలు అడిగినందుకే తన వీసా రద్దు చేశారని స్వెండ్‌సెన్ ఆరోపించారు.ఈ పరిణామంపై స్పందించిన రాహుల్, సదస్సుకు రాలేకపోయిన నార్వే జర్నలిస్ట్‌కు భారత్ తరపున క్షమాపణలు చెబుతున్నట్లు ప్రకటించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అసమ్మతి గొంతులను నొక్కేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.



హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక 'భారత్ సమ్మిట్' ముగింపు సభలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని నరేంద్ర మోడీ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని, ఫాసిస్టు శక్తులపై ప్రేమ, అహింస అనే ఆయుధాలతోనే తాము పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు ప్రారంభంలోనే రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావాల్సిన పలువురు విదేశీ నాయకులు, ప్రతినిధులను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుందని ఆరోపించారు. కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడం వల్లే వారిని రప్పించలేకపోయామని చెబుతూ.. సదస్సుకు రాలేకపోయిన ప్రతినిధులందరికీ ఆయన బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. ప్రపంచంలో రెండు రకాల మనుషులు ఉంటారని రాహుల్ గాంధీ విశ్లేషించారు. అందరి మాట వింటూ నేర్చుకునే వారు కొందరైతే, అన్నీ తమకే తెలుసని, తామే దేవుళ్లమని భావించే వారు మరికొందరు ఉంటారని అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి ధోరణి ఉన్నవారినే 'ఫాసిస్టులు' అంటారని ఆయన వ్యాఖ్యానించారు. వ్యవస్థలు కుప్పకూలినప్పుడే ఫాసిస్టులు బయటకు వస్తారని, వారు కేవలం గట్టిగా అరుస్తారే తప్ప

మిగతా 2లో..

తెలంగాణ సామ్ముతో పర్యటనలు

42 శాతం రిజర్వేషన్ల హామీ అమలుకు నోచలేదు

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ?

హామీలపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి

కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఎక్స్ వేదికగా

మిగతా 12లో..

రాహుల్ చెప్పేవన్నీ కట్టుకథలే..

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు కిషన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారంటూ రాహుల్ గాంధీ చేసిన

మిగతా 12లో..



అక్రమ హౌస్ అరెస్టులతో బీజేపీని ఆపలేరు..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రాంచందర్ రావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): ఉదయం 6 గంటల నుంచే పోలీసులు తన నివాసం వద్ద భారీగా మోహరించి బయటకు వెళ్లకుండా

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- గిగ్ వర్కర్ల బాధ నాకు తెలుసు..
- గిగ్ వర్కర్లకు 5 లక్షల ప్రమాద బీమా
- పది లక్షల ప్రమాద బీమా ఇస్తోంది
- పింఛను, ఇతర సౌకర్యాలు అందుతాయి
- ప్రతి డెలివరి, రవాణాకు 1 శాతం మీకే..
- దేశంలో రెండు ఆలోచన విధానాలు
- మొదటిది ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానం
- అది కట్టు బానిసత్వాన్ని కోరుతుంది..
- రెండవది గిగ్ వర్కర్.. దేశానికి పునాది
- దేశ భాగస్వామి అని కాంగ్రెస్ ఆలోచన
- రక్షణ కల్పించాలనేది కాంగ్రెస్ ఆలోచన
- లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్
- గిగ్ వర్కర్లకై ప్రత్యేక సంక్షేమ విధానం
- గిగ్ వర్కర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డు..
- వర్కర్లను అన్ని విధాలా ఆదుకుంటాం
- మాట ఇస్తే మట్టిలో కలిసినా తప్పరు
- రాహుల్ పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసలు
- గిగ్ వర్కర్ల ర్యాలీలో పాల్గొన్న రాహుల్
- గిగ్‌వర్కర్లకు భద్రత, సంక్షేమ పథకం
- ప్రారంభించిన రాహుల్, రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): గిగ్ వర్కర్ల బాధ, నొప్పి తనకు తెలుసని లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. హైదరాబాద్‌లో గిగ్ వర్కర్ల ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. మీరు ఎలా ఉన్నారంటూ గిగ్ వర్కర్లను కాంగ్రెస్ అగ్రనేత పలకరించారు. గిగ్ వర్కర్ల కష్టం గుర్తించే తాను, తమ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తామని నాడు హామీ ఇచ్చాం, వాగ్దానం చేశామన్నారు. తాము ఆ వాగ్దానాన్ని నెరవేర్చామని చెప్పుకొచ్చారు. గిగ్ వర్కర్లకు సంబంధించిన డేటా ఇప్పటి వరకు భారతదేశంలో లేదన్నారు. డెలివరీకి సంబంధించి ఎంత సమయం పడుతుంది.. ఎంత ఇస్తారనే సమాచారం కూడ లేదని.. కష్టం మీది కానీ మీ సమాచారం మీ దగ్గర లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మీ కోసం పని చేస్తోందని.. ప్రతి డెలివరీపై మీకు వచ్చే దానిని మీకు తెలియజేస్తోందని వివరించారు. తెలంగాణలో నగరాల్లోని ఎండల్లో మీరు మోటార్ సైకిళ్లపై వెళుతుంటారని. మీకు విశ్రాంతి కోసం ఎటువంటి రెస్ట్ హౌజ్‌లు లేవని.. ఇప్పుడు మీరు రెస్ట్ తీసుకునేందుకు హైదరాబాద్‌లో, తెలంగాణలోని ఇతర నగరాల్లో రాష్ట్ర ప్రభుత్వం రెస్ట్ హౌజ్‌లు నిర్మించిందన్నారు. గిగ్ వర్కర్లకు అనారోగ్యం వచ్చినప్పుడు రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ. పది లక్షల ప్రమాద బీమాను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోందని రాహుల్ గాంధీ

మిగతా 2లో..



రాష్ట్రంలో క్యాన్సర్‌ను నోటిపై చేస్తున్నాం

పదేళ్ల ఆరోగ్యశ్రీ డేటాను విశ్లేషించాలి

డేటాతో ఆరోగ్య సమస్యలకు మూలం తెలుస్తుంది

హెల్త్ సైన్సెస్ క్యాంపస్ శంకుస్థాపనలో సీఎం రేవంత్

జూన్ నాటికి పీహెచ్ఎఫ్ఐ భవనం పూర్తి కావాలని ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): పీహెచ్ఎఫ్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ మాస్టర్‌ప్లాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆ క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. జూన్ 2028 నాటికి పీహెచ్ఎఫ్ఐ భవనం పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. పీహెచ్ఎఫ్ఐ యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతుందని ఆకాంక్షించారు. పదేళ్ల ఆరోగ్యశ్రీ డేటా విశ్లేషిస్తే రాష్ట్రంలో ఆరోగ్య సమస్యలకు మూలం తెలుసుకోవచ్చని సూచించారు. ఇప్పుడు రాష్ట్రంలో క్యాన్సర్‌ను నోటిపై చేస్తున్నామని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ విధానాలు దేశాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాయని రేవంత్‌రెడ్డి అన్నారు. నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యమిచ్చారని, రాజీవ్‌గాంధీ కంప్యూటర్, ఇంటర్నెట్ వ్యవస్థను తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పుడు మారుమూల ప్రాంతాల్లోనూ విద్యావకాశాలున్నాయని తెలిపారు. కానీ నాణ్యత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాలకు

మిగతా 12లో..

తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా బీఎం సందీప్

కీలక మార్పు చేసిన ఏఐసీసీ.. ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కీలక మార్పు చేసింది. రాష్ట్ర పార్టీ వ్యవహారాల కొత్త ఇన్‌ఛార్జ్‌గా కర్ణాటకకు చెందిన సీనియర్ నేత బీఎం సందీప్‌ను నియమిస్తూ ఏఐసీసీ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన మీనాక్షి నటరాజన్ స్థానంలో బీఎం సందీప్‌కు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.కర్ణాటక రాష్ట్రానికి చెందిన బీఎం సందీప్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగిన

మిగతా 2లో..



విద్యా శాఖలోనే కొనసాగనున్న పాలిటెక్నిక్‌లు

వెనక్కి తగ్గిన ప్రభుత్వం, జీవో 157 విడుదల

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని సాంకేతిక, నైపుణ్య విద్యా సంస్థల పరిపాలనా నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విద్యాశాఖ పరిధిలోని ఉన్నత విద్యా విభాగం కిందకు తీసుకువస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) సంజయ్ జాజు జీవో విడుదల చేశారు. గతంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పేరును 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్(శక్తి)'గా

గిరిబాబు ఇక లేరు

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి


600కు పైగా చిత్రాల్లో నటించిన గిరిబాబు

నివాళులర్పించిన సినీ నటులు, ప్రముఖులు



హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): తెలుగు చిత్రసీమలో మరో విషాదం చోటుచేసుకుంది. తనదైన నటనతో దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన సీనియర్ నటుడు గిరిబాబు (80) ఇక లేరు. గత కొంత కాలంగా వయోభారం రీత్యా

మిగతా 12లో..



పెను ప్రమాదం..

5 అంతస్తుల భారీ నౌకను ఢీకొట్టిన ట్యాంకర్

చూస్తుండగానే నీటమునిగిన క్రూయిజ్ నౌక

ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికులు

మిస్సిస్సిప్పి నది తీరంలోని పోర్ట్ వద్ద ఘటన

న్యూఢిల్లీ, నవంబర్ 14(ప్రజాజ్యోతి): న్యూ ఓర్లీన్స్ నౌకాశ్రయంలో పెను ప్రమాదం చోటుచేసుకుంది. మిస్సిస్సిప్పి నది తీరంలోని పోర్ట్ వద్ద లంగరు వేసి ఉన్న భారీ క్రూయిజ్ నౌకను.. ఆయిల్ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. దీంతో అందరూ చూస్తుండగానే

మిగతా 2లో..



సింగూరు ప్రాజెక్టు నుంచి జలసవ్వళ్ళు

రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

హైదరాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టు నుంచి అధికారులు నీటిని విడుదల చేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టుకు సంబంధించిన రెండు గేట్లను ఎత్తి దిగువన ఉన్న

మిగతా 12లో..

సంపాదకీయం

సమ్మిట్‌పై రాజకీయ రచ్చ!?

ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలపై చర్చించేందుకు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్–2026 కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. హైదరాబాద్ హైటెక్స్‌లో తెలంగాణ రైజింగ్ ఇతివృత్తంగా కీలక ప్యానల్ చర్చలు జరిగాయి. పట్టణీకరణ, ఫ్యూచర్ సిటీ, ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలపై దేశవిదేశాల నుంచి వచ్చిన ప్రముఖులు, నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సామాజిక సమానత్వం, సంక్షేమ పథకాల అమలుపై ప్రధానంగా చర్చ సాగింది. అయితే దీనిపై తెలంగాణ రాజకీయాల్లోనూ వేడి పెంచుతోంది. రాహుల్ గాంధీ పర్యటన, తెలంగాణ రైజింగ్ థీమ్, గిగ్ వర్కర్ల సంక్షేమం, ఆటో కార్మికులకు ఇళ్ల నిర్మాణం వంటి అంశాలు చర్చనీయాంశమయ్యాయి. ఈ సదస్సుపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తుండగా, కాంగ్రెస్ మంత్రులు కౌంటర్లు ఇస్తున్నారు. దీంతో రాజకీయంగా కొత్త చర్చ మొదలైంది. కాగా.. భారత్ సమ్మిట్ పై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పించాయి. ఇరు పార్టీలు సమ్మిట్ లక్ష్యంగా మూకుమ్మడి దాడికి దిగాయి. విమర్శలే అస్త్రంగా, ఆకాశమే హద్దుగా రాజకీయ విమర్శలు చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునే పెట్టె దిశగా బాణాలు సందిస్తున్నాయి. భారత్ సమ్మిట్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. భారత్ సమ్మిట్ కాదు.. భారత వ్యతిరేక సమ్మిట్ అన్నారు. భారత అభివృద్ధి, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసే కుట్ర జరుగుతుందని.. మోదీపై తప్పుడు ఆరోపణలకు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. భారత్ వ్యతిరేక శక్తుల కోసమే రాహుల్ పనిచేస్తున్నాని.. ఆయన విజన్ ఏంటో చెప్పాలన్నారు. దేశంలో పెట్టుబడులను అడ్డుకునేందుకే భారత్ సమ్మిట్.. నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై రాహుల్ మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ తీరుతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ సైతం విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీ లక్ష్యంగా చేసుకుని తన పర్యటనపై విమర్శల జడిని కురిపించింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుదాడికి దిగారు. రాహుల్‌గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. నిరుద్యోగ విద్యార్థుల గొంతు నులిమినప్పుడు ఏమయ్యారు, లగచర్ల ఘటనపై ఎందుకు స్పందించలేదంటూ రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. గిరిజన మహిళలను అవమానించినప్పుడు చలనం లేదు, హైడ్రాతో ఇళ్లు కూలుస్తుంటే ఢిల్లీలో నిద్రపోతున్నారా అని అడిగారు. హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై.. కేబీఆర్ పార్కు విధ్వంసంపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలపై ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై దాడులు జరిగినా, రైతులు, నేత కార్మికులు ఆత్మహత్యలపై మాట్లాడేందుకు సమయం లేదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వఅవినీతిపై కాంగ్రెస్ నేతలే మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రజల సొమ్ముతో ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యముందా అని కేటీఆర్ అడిగారు. మరోవైపు విపక్షాల విమర్శలను అంతే ధీటుగా అధికార పార్టీ నాయకులూ తిప్పికొట్టే ప్రయత్నం చేసారు. ఇరుపార్టీలపై విమర్శల బాణాలు సంధించారు. భారత్ సమ్మిట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రులు. భారత్ సమ్మిట్‌ను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యం, సమాజం, శాంతి కోసమే భారత్ సమ్మిట్ జరుపుతున్నామని చెప్పారు. హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఏం చేసేది అనేది రేపు రాహుల్ చెబుతారని మంత్రులు పేర్కొన్నారు. నిత్యం విందులు, వినోదాల్లో తిరిగే వారికి భారత్ సమ్మిట్ అలాగే కనిపిస్తుందని.. ప్రజాస్వామ్యం, సమాజం, శాంతి కోసమే భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలది రాహుల్‌గాంధీ స్థాయి కాదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాహుల్‌గాంధీ కాపాడుతున్నారని.. దేశాన్ని ఐక్యంగా ఉంచుతున్నందుకే.. బీజేపీ వాళ్లు భయపడుతున్నారని పొన్నం పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రతిపక్షాల పై ఎదురుదాడికి దిగారు. ప్రెస్ మీట్ పెట్టి మరీ ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడబలుక్కొని రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ సమిట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ బ్రాండ్‌ను ఆవిష్కరించే సమిట్‌పై నిధులు దుర్వినియోగం పేరుతో అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్, ముఖ్యనేతలు, రాష్ట్ర మంత్రులతో కలిసి సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ జనహితమైన ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రధాని మోదీ ఏంచేసినా ఒప్పు, రాహుల్‌గాంధీ ఏం చేసినా తప్పు అన్నట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమిట్‌పై బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. పాత్రికేయులకు వీసాలు నిరాకరించడం, కొందరు ప్రజాప్రతినిధులను రాకుండా అడ్డుకోవడం ద్వారా కేంద్రం ప్రభుత్వం సమిట్‌కు అడ్డంకులు సృష్టించిందని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కూడబలుక్కొని అర్థరహిత ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఏ ప్రజాప్రయోజన కార్యక్రమాన్ని చేపట్టినా గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నాయని సీఎం మండిపడ్డారు.గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించే పాలసీని ఆవిష్కరించేందుకు రాహుల్‌గాంధీ హైదరాబాద్ వస్తుంటే బీజేపీ నేతలకు ఉన్న అభ్యంతరం ఏంటని సీఎం ప్రశ్నించారు. భారత్ సమిట్ ప్రతినిధులు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ విధానాల వివరణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు. ఏది ఏమైనా విమర్శలు ప్రతివిమర్శలతో అధికార, ప్రతిపక్షాలు వింటర్ సీజన్లో తెలంగాణలో రాజకీయ వేడిని పుట్టిస్తున్నాయి.



ఫాసిస్టు శక్తులను తరిమికొడతాం..

మొదటిపేజీ తరువాయి..

ఇతరుల మాట వినరని విమర్శించారు. మెజారిటీ ప్రజలు వినయంతో ఉండి ఇతరుల బాధలను అర్థం చేసుకుంటారని, గత దశాబ్ద కాలంగా దేశంలో ఫాసిస్టుల ఆగడాలు పెరిగిపోయాయని, ప్రస్తుతం దేశంలో ఈ రెండు వర్గాల మధ్యే అసలైన పోరాటం జరుగుతోందని రాహుల్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, కార్పొరేట్ విధానాలపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ప్రపంచ కుబేరుల జాబితాలో 600వ స్థానంలో ఉన్న ఒక వ్యాపారవేత్త, ఏడు నెలల క్రితం ఏకంగా 2వ స్థానానికి చేరుకున్నారని పరోక్షంగా అదానీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ, అదానీల కలయిక వల్ల రాజకీయాలకు, వ్యాపారానికి మధ్య ఉన్న గీత చెరిగిపోయిందని ఆరోపించారు. ఎయిర్‌పోర్టులు, పోర్టులు, బ్రిడ్జిలు, సిమెంట్, డిఫెన్స్.. ఇలా ఏ రంగం చూసినా అదానీ ఆస్తులే కనిపిస్తున్నాయని విమర్శించారు. గత దశాబ్ద కాలంలో బీజేపీ ఆస్తులు 11 రెట్లు పెరిగాయని, ఎవరూ పోటీ పడలేని ఆర్థిక శక్తిగా ఆ పార్టీ మారిందని అన్నారు. మీడియా, ప్రెస్ కాన్ఫరెన్సులు, బహిరంగ సభలన్నీ మోడీ గుప్పిట్లోకి వెళ్లిపోయాయని, టీవీలు, సోషల్ మీడియాలో 24 గంటలూ మోడీ, బీజేపీనే చూపిస్తూ ప్రతిపక్షాలకు కనీస మద్దతు లేకుండా చేశారని మండిపడ్డారు.తమ పోరాట పంథాను వివరిస్తూ.. ద్వేషం, హింసతో ఫాసిస్టు శక్తులను ఎదుర్కోలేమని, అవి తమ సిద్ధాంతాలు కావని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కోపం, ద్వేషం లేకుండా కేవలం ప్రేమ, ఆప్యాయతతోనే వారిని ఎదుర్కొంటామని చెప్పారు. సత్యం, అహింస, ప్రేమ చేతిలోనే వారు ఓడిపోయే రోజు కచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమలాగే ఆలోచిస్తూ ఒకే తరహా ఆర్థిక వ్యవస్థ, ద్వేషపూరిత శక్తులపై పోరాటం చేస్తున్న మిత్రులందరికీ ఆయన స్వాగతం పలికారు. తాము ఎవరినీ ద్వేషించమని, కించపరచమని చెబుతూనే.. దేశంలోని ప్రతి మూల నుంచీ ఫాసిస్టు శక్తులను తరిమికొట్టడమే తమ లక్ష్యమని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉండే పెద్దలు ప్రజల సమస్యలు వినడం లేదని రాహుల్ ఆరోపించారు. తాము చేపట్టిన పాదయాత్రలో అనేక ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం దిశగా కాంగ్రెస్ పోరాటం చేసిందన్నారు. కొందరిని కొంతకాలమే మోసం చేయగలరని, అందరినీ ఎల్లకాలం మోసం చేయలేరని కెన్నడీ చెప్పారన్నారు. అబద్ధాలతో ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారని నిలదీశారు. సత్యం, అహింస అనేవి బలమైన ఆయుధాలని, హింస, విద్వేషం, ఘర్షణ వాతావరణంలో అభివృద్ధి చెందలేమని స్పష్టం చేశారు. విద్వేషం, అహింసతో వాళ్లను ఓడించలేమని, తమ మనస్తత్వం అలాంటిది కాదని పేర్కొన్నారు. ‘భారత్ సమ్మిట్’లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. ఒకే ఆలోచనా ధోరణి కలిగిన ప్రపంచ నాయకులు, ప్రభావశీలురను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ సమ్మిట్ ఒక గొప్ప వేదికని ఆయన అభివర్ణించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ఈ కార్యక్రమం జరగడం ఎంతో ప్రత్యేకమని పేర్కొంటూ, దేశంలో రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావడానికి నెహ్రూ దార్శనికత ఎంతో దోహదపడిందని గుర్తుచేసుకున్నారు.ఈ సదస్సు కోసం 70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులను ఆహ్వానించామని, అయితే కేంద్ర ప్రభుత్వం వారిలో చాలామందికి వీసాలను రద్దు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు తమను గమనిస్తూనే ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రెండు భిన్నమైన శక్తుల మధ్య పోరాటం జరుగుతోందని సీఎం విశ్లేషించారు. ఒక శక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చూస్తుంటే, మరో శక్తి దాన్ని నాశనం చేసి నియంతృత్వాన్ని రుద్దాలని చూస్తోందని మండిపడ్డారు. తాము రాజ్యాంగం, చట్టబద్ధ పాలన, పర్యావరణ పరిరక్షణ, అందరికీ సమాన అవకాశాల కోసం కట్టుబడి ఉంటే.. ప్రత్యర్థులు మాత్రం కేవలం తమ సంపన్న మిత్రులను కాపాడుకోవడానికి, కొద్దిమంది చేతుల్లోనే



అధికారాన్ని కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తాము చర్చలు, సంప్రదింపులను కోరుకుంటుంటే, వారు ఒకే వ్యక్తి నుంచి ఆదేశాలు రావాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గొప్ప లక్ష్యం కోసం పోరాడుతున్న తమను ఏ శక్తీ ఆపలేదని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ, కోవిడ్ తర్వాత అన్ని దేశాల్లోనూ ప్రాథమిక హక్కులపై దాడులు, విద్య, ఉపాధి, వైద్యం, ద్రవ్యోల్బణం వంటి ఒకే రకమైన సమస్యలు ఎదురవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వాలు సంపన్నుల కోసం కాకుండా సామాన్య ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం, దళితులు, మైనారిటీలు, ఓబీసీల సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశాన్ని కాపాడుకునేందుకు అందరం చేతులు కలపాలని, 70 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ ప్రజాస్వామ్య సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. “గిగ్ వర్కర్లకు పింఛను, ఇతర సౌకర్యాలు అందుతాయి.. ప్రతి డెలివరి, ప్రతి రవాణాకు సంబంధించిన 1 శాతం మీ గిగ్ వర్కర్ల ఖాతాలో చేరుతుంది. ఆ డబ్బు గిగ్ వర్కర్ల బోర్డుకు చేరుతుంది. అక్కడి నుంచి మీ ఖాతాకు చేరుతుంది. దేశంలో రెండు ఆలోచన విధానాలు ఉన్నాయి.. మొదటిది ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానం.. అది కట్టు బానిసత్వాన్ని కోరుతుంది.. 24 గంటలు పని చేయాలి. శ్రమను దోచుకునేవి.. మీ శ్రమను అదానీకి, అంబానీకి దోచిపెట్టేవి. రెండవది గిగ్ వర్కర్.. దేశానికి పునాది, దేశ భాగస్వామి అని కాంగ్రెస్ ఆలోచన విధానం. గిగ్ వర్కర్‌కు రక్షణ కల్పించాలనేది కాంగ్రెస్ ఆలోచన.. మీకు ప్రతి డెలివరిలో వాటా రావాలని, మీకు రెస్ట్ దొరకాలని కాంగ్రెస్ భావిస్తోంది.. నరేంద్ర మోడీ ఆలోచన విధానం.. మీకు ఏం దక్కవద్దంటోంది.. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ పిల్లలకు చదువు, మీ ఆరోగ్యానికి అండగా ఉంటుంది.. మీరు భయపడవద్దు.. మీకు మేం అండగా ఉంటాం..” అని భరోసా ఇచ్చారు. జై హింద్.. జై తెలంగాణ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

గిగ్‌వర్కర్ల కష్టానికి చట్టబద్ధమైన ఆదాయం లభించడం తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గిగ్‌వర్కర్లకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు కోసం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ చేతులమీదుగా గిగ్‌వర్కర్ల చట్టాన్ని అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. నెహ్రూ జయంతి సందర్భంగా గిగ్‌వర్కర్లకు పథకాన్ని అంకితం చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. గిగ్‌వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తామని, గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఈ చట్టం వారికి రక్షణ కల్పిస్తుందని వివరించారు. రాహుల్ మాట ఇస్తే.. మట్టిలో కలిసినా మాట తప్పరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గిగ్ వర్కర్ల కోసం 12 హామీలతో ప్రత్యేక సంక్షేమ విధానం..గిగ్ వర్కర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డు.. నాలుగు గోడల మధ్య కూర్చుని తయారు చేసిన చట్టం కాదు.. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. జయభేరి గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్స్ పాలసీ ప్రారంభమైంది. తెలంగాణలో గిగ్ వర్కర్స్ సంక్షేమ పథకం అమల్లోకి రానుంది. ఇక ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4,000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి పేదల కష్టాలను రాహుల్ గాంధీ తెలుసుకున్నారన్నారు. పాదయాత్రలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో రాహుల్ గాంధీని గిగ్ వర్కర్స్ కలిసి తమ సమస్యలను వివరించారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది, గిగ్ వర్కర్స్ రక్షణ కోసం చట్టం తీసుకువస్తామని రాహుల్ గాంధీ ఆనాడు మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు.ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబ వారసుడిగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్స్ చట్టం ఈ రోజు అమలవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. “గిగ్ వర్కర్స్‌కు లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. గిగ్ వర్కర్స్ బోర్డును ఏర్పాటు చేశాం. రాహుల్ గాంధీ మాట ఇస్తే సువర్ణాక్షరాలతో లిఖించినట్లే. రాహుల్ గాంధీ మాట మాకు ఆదేశం. ఈ చట్టం అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుంది. ఈ ప్రభుత్వం గిగ్ వర్కర్స్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటుంది. గిగ్ వర్కర్స్ తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు చెబుతున్నాం.” అని సభలో వ్యాఖ్యానించారు.

అంతకు ముందు నిర్వహించిన గిగ్‌వర్కర్ల ర్యాలీలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ సహా పలువురు మంత్రులు పాల్గొన్నారు. శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో గిగ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పెను ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

క్రూయిజ్ నౌక నీటమునిగింది. అయితే అందులోని ప్రయాణికులు, సిబ్బంది అంతా ప్రాణాలతో బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో కనీసం 32 మంది గాయపడగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని న్యూ ఓర్లీన్స్ మేయర్ హెలెనా మోరెనో వెల్లడించారు.‘అట్లాంటిక్ ఆస్ఫాల్ట్’ అనే ట్యాంకర్ స్టీరింగ్ వ్యవస్థలో లోపం తలెత్తి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడ్డున నిలిపి ఉంచిన ఐదు అంతస్తుల ‘అమెరికన్ హెరిటేజ్’ అనే క్రూయిజ్ నౌకను అది బలంగా ఢీకొట్టినట్లు అధికారులు ధ్రువీకరించారు. ప్రమాద సమయంలో క్రూయిజ్ నౌకలో ప్రయాణికులు, సిబ్బంది కలిపి దాదాపు 180 మంది ఉన్నారని.. ట్యాంకర్ బలంగా ఢీకొట్టడంతో నౌకలోకి ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు వచ్చిందని పేర్కొన్నారు. ఫలితంగా క్రూయిజ్ షిప్ ఒకవైపునకు ఒరిగి బోల్తా పడిందన్నారు.అంతకుముందు ప్రమాద సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. మునిగిపోతున్న నౌక నుంచి ప్రయాణికులను రక్షించాయి. దాదాపు 19 డిగ్రీల సెల్సియస్ చల్లటి నీటిలో కొట్టుమిట్టాడుతున్న బాధితులను రెస్క్యూ బృందాలు సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి. ఈ ప్రమాదంలో ఒక్కరు కూడా నీటిలో గల్లంతు కాలేదని.. అందరూ సురక్షితంగా బయటపడటం నిజంగా అద్భుతమని మేయర్ హెలెనా మోరెనో ఆనందం వ్యక్తం చేశారు. మరోవైపు ట్యాంకర్ స్టీరింగ్ వ్యవస్థ విఫలమవడమే ప్రమాదానికి కారణమని కోస్ట్ గార్డ్ కెప్టెన్ మెలానీ బర్న్‌హామ్ కూడా పేర్కొన్నారు. అటు ప్రమాదం నుంచి బయటపడిన ప్రయాణికులను సమీపంలోని ఒక ఆడిటోరియంకు తరలించారు. నౌక మునిగిపోవడంతో చాలామంది ప్రయాణికులు తమ గుర్తింపు కార్డులు, కారు తాళాలు, సెల్‌ఫోన్లను కోల్పోయారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన వీరందరికీ ఆహారం, బస, రవాణా సదుపాయాలతో పాటు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా ‘అమెరికన్ క్రూయిజ్ లైన్స్’ సంస్థ నిర్వహిస్తున్న ఈ నౌక.. 8 రోజుల పర్యటన ముగించుకుని న్యూ ఓర్లీన్స్‌లో ప్రయాణాన్ని ముగించాల్సి ఉండగా ఈ ప్రమాదం జరిగింది.

రామ్‌లీలా మైదానంలో సభలకు కొత్త నిబంధనలు

మొదటిపేజీ తరువాయి..

అనుమతించాలని ప్రతిపాదించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యే సభ నిర్వహించాలని ప్రతిపాధించారు. ఇదే సమయంలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై నిర్వాహకులే బాధ్యత వహించేలా ముసాయిదా కార్యాచరణ విధానాన్నిరూపొందించారు. ఈ ముసాయిదా ఆమోదం కోసం ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపినట్లు ఢిల్లీ పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఇది ప్రాథమిక దశలోనే ఉందని, నిబంధలను ఇంకా ఖరారు కావాల్సి ఉందని తెలిపారు. రామ్‌లీలా మైదాన్‌లో కార్యక్రమం నిర్వహించాలనుకునే నిర్వాహకులు ముందుగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి మైదానం అందుబాటులో ఉందనే అనుమతి పొందాలి. ఆ తర్వాతే పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమానికి 10 రోజులు ముందుగానే దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని ముసాయిదాలో పేర్కొన్నారు. సభలు, నిరసన కార్యక్రమాలకు వచ్చే ప్రజల నిర్వహణ బాధ్యతలను నిర్వాహకులపైనే ఉంచేలా మార్గదర్శకాలు రూపొందించారు. ఇందులో ట్రాఫిక్ కోఆర్డినేషన్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, సభకు వచ్చే ప్రజల్ని నిర్వహించడం వంటి బాధ్యతల్ని నిర్వాహకులే నిర్వహించాల్సి ఉంటుంది. రహదారులు, అత్యవసర సేవల వాహనాలు వెళ్లే మార్గాలకు అడ్డంకులు లేకుండా చూసుకోవాలి. తాగునీరు, వైద్య సహాయం, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించడం, చెత్తను తొలగించే ఏర్పాట్లను కూడా నిర్వాహకులే చూసుకోవాలి. ఇదే సమయంలో సభకు వచ్చే వారు తుపాకులు, కత్తులు, ఖడ్గాలు, ఈటెలు, పదునైన వస్తువులు, ఇతర నిషేధిత సామాగ్రిని తీసుకురాకుండా చర్యల్ని ప్రతిపాదించారు. రామ్ లీలా మైదాన పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలని ముసాయిదాలో పేర్కొన్నారు.

చర్లపల్లి కారాగారంలో ప్రభుత్వ ఐటీఐ

మొదటిపేజీ తరువాయి..

గుర్తింపు పొందిన సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులను అభ్యసించే అవకాశం కలుగుతుంది. జైళ్లను కేవలం నిర్బంధ కేంద్రాలుగా కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, పునరావాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్న శాఖ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనం.భారత ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి క్రాఫ్ట్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద తొమ్మిది ప్రమాణాలకు అనుగుణమైన ట్రేడ్‌లకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఒక్కో బ్యాచ్‌లో 200 మంది అభ్యర్థులకు శిక్షణ అందించేలా ప్రతిపాదించారు. ఆమోదం పొందిన కోర్సుల్లో ఫిట్టర్, పెయింటర్ (జనరల్), వీవింగ్ టెక్నీషియన్, వుడ్ వర్క్ టెక్నీషియన్, వెల్డర్, డ్రెస్ మేకింగ్, హౌస్ కీపర్, హార్టికల్చర్, ఫ్లోరికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్ ఉన్నాయి. జైళ్లో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు నైపుణ్యాభివృద్ధి, పునరావాస కేంద్రాలుగా మార్చేందుకు ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని సీనియర్ ఐపీఎస్ అధికారి సౌమ్య మిశ్రా అన్నారు. ఇప్పటికే సుమారు 200 మంది ఖైదీలు ఐటీఐ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. వివిధ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ అందించేందుకు తొమ్మిది మంది నైపుణ్యం కలిగిన శిక్షకులు అందుబాటులో ఉన్నారన్నారు. ఖైదీలలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ, ఇటీవల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) ద్వారా 78 మంది ఖైదీలు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని సౌమ్య మిశ్రా తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీతో ఎంఓయూ కుదుర్చుకున్న అనంతరం 70 మంది ఖైదీలు పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరారని వెల్లడించారు. విద్యార్హతలు పూర్తి చేసే ఆసక్తి కలిగిన ఖైదీలను ఐటీఐ కోర్సులు అభ్యసించేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. విద్యతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణను అనుసంధానం చేయడం ద్వారా ఖైదీలకు విడుదల అనంతరం ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. వారు నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కలిగిన పౌరులుగా సమాజంలో తిరిగి స్థిరపడేందుకు దోహదపడుతుందని ఆమె వివరించారు. స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య కీలక పాత్ర పోషిస్తాయని శక్తి శాఖ కార్యదర్శి దాసరి హరిచందన పేర్కొన్నారు. గుర్తింపు పొందిన ఐటీఐ కోర్సులను పూర్తి చేసిన ఖైదీలు తమ నైపుణ్యాలు, అర్హతలను అనుసరించి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు. ఖైదీలు ఈ శిక్షణా సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, విడుదల అనంతరం గౌరవప్రదమైన, ఉత్పాదక జీవితాన్ని గడిపేందుకు సిద్ధం కావాలని ఉపాధి శిక్షణ శాఖ సంచాలకులు ఎ.క్రాంతి వెస్లీ సూచించారు.

తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా బీఎం సందీప్

మొదటిపేజీ తరువాయి..

నాయకుడు. ప్రస్తుతం ఆయన ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో మహారాష్ట్ర, గుజరాత్ పీసీసీలకు సహ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసి, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేశారు.



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం సాధించడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నూతన ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన బీఎం సందీప్‌కు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు అభినందనలు తెలుపుతున్నారు.

ఓబీసీ కులగణన చేపట్టాలి

డిసెంబర్ 14న ఢిల్లీలో బీసీల జనభేరి సభను విజయవంతం చేయాలి

నిర్మల్ టౌన్ : నవంబర్ 14 (ప్రజాజ్యోతి)
జాతి జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ



సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ పోస్టర్‌ను శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో బీసీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 14న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించే బీసీల జనభేరి సభకు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే బీసీ ఉద్యమ నేత తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, ఈసవేణి మనోజ్ యాదవ్, డా. సుభాష్ రావు, ఆకుల సుదర్శన్, యాటకారి సాయన్నతో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు ఆడెపు హన్మయ్య కన్నుమూత

పార్టీకి తీరని లోటంటూ బీఆర్ఎస్ శ్రేణుల తీవ్ర సంతాపం



నేరడిగొండ నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
తెలంగాణ ఉద్యమంలో కుమారి గ్రామం నుండి కీలక పాత్ర పోషించి, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఏర్పరుచుకున్న తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆడెపు హన్మయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి నడిచిన ఆయన, ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేశారు. గతంలో కుమారి గ్రామ పీఏసీఎస్ ఉపాధ్యక్షులుగా, అలాగే రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించి రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. గ్రామ, మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీలో అత్యంత క్రియాశీలకంగా, నిబద్ధత కలిగిన కార్యకర్తగా ఆయన అందరి మన్ననలు పొందారు. నిబద్ధత గల ఒక గొప్ప నాయకుడిని కోల్పోవడం పార్టీకి, గ్రామానికి తీరని లోటని మండల మరియు గ్రామ బీఆర్ఎస్ పార్టీ కమిటీలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గాయపడిన కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి)
ఖానాపూర్ పట్టణంలోని 2వ వార్డు శివాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిస్పాటి వెంకటప్పయ్య కాలికి గాయం కావడంతో, విషయం



తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ సర్పంచ్ బక్కశెట్టి లక్ష్మణ్ మధుర సత్యనారాయణ శంకర్ కావలి సంతోష్ ద్యావతి రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జంగల్ శంకర్ గొర్రె గంగాధర్ శేషాద్రి శంకర్లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరం

జన్నారం,నవంబర్14(ప్రజాజ్యోతి)
ప్రజల ఆరోగ్య పరిరక్షణ అనే లక్ష్యంగా జన్నారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరాన్ని



నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మధుమేహ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే మధుమేహ వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండారి మారుతిరాజ్,రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, జోన్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్,మల్యాల బాపన్న,వావిలాల రాజు,ప్రవీణ్ కుమార్,జాజుల శ్రీనివాస్,సతీష్ కుమార్, సైన్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి

సెల్ఫ్ అఫిడవిట్‌లతో నిష్పక్షపాత సర్వే చేపట్టాలి: న్యూ డెమోక్రసీ డిమాండ్

ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):
నిర్మల్ జిల్లా ఖానాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు లబ్ధిదారుల లతో స్థానిక మున్సిపల్ పార్కులో సమావేశం నిర్వహించి సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ.. ఇళ్ల కేటాయింపుల్లో అనర్హులకు లబ్ధి చేకూరిందని, అర్హులైన పేదలు మాత్రం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖానాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయినా అనేక మంది అర్హులకు ఇళ్లు అందలేదన్నారు. మరోవైపు అనర్హులకు ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు సర్వేలు నిర్వహించినప్పటికీ ఇప్పటికీ అనర్హులను గుర్తించి తొలగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. సర్వేలు జరిగినా అక్రమ కేటాయింపులపై



చర్యలు తీసుకోకపోవడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలని కోరారు. ప్రతి లబ్ధిదారుడి వద్ద ఎలాంటి ఆస్తులు లేవని పేర్కొంటూ సెల్ఫ్ అఫిడవిట్ తీసుకోవాలని, వాటి ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి అర్హులు, అనర్హులను గుర్తించాలని సూచించారు. పారదర్శకంగా విచారణ జరిపితే అక్రమాలు వెలుగులోకి వచ్చి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై అధికారులు నిర్లక్ష్యం వీడి, ఇప్పటికైనా సమగ్ర విచారణ చేపట్టి అనర్హులను తొలగించి,నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ తోటరాద ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గూట్ల ప్రసాద్ డబుల్ బెడ్ రూమ్ బాధన కమిటీ నాయకులు ముళ్ళ వారి గీత లక్ష్మి కమల లావణ్య రుక్మ షాదుల్లా మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం

నేరడిగొండ, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
బాలల హక్కుల పరిరక్షణకు, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాలల గ్రామసభలు బలమైన వేదికలుగా నిలవాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) రమేష్, స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం) పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల గ్రామసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. బాలలే భావి భారత పౌరులని, వారికి నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల గ్రామసభల ద్వారా విద్యార్థులు తమ సమస్యలను, పాఠశాల అవసరాలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు బాలల అభిప్రాయాలకు, హక్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బాలల సంక్షేమం, సురక్షి



తమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ సాగర్ రెడ్డి, ఎంపీఓ జీవన్ రెడ్డి, ఏపీఓ వసంత్, టీవీ వినోద్, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదోడి కంచంపై ధరల పిడుగు

మంచిర్యాలరూరల్ నవంబర్14(ప్రజాజ్యోతి):
ఒకవైపు చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొస్తున్న పేద,మధ్యతరగతి ప్రజలు.. మరోవైపు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు.వెరసి సామాన్యుడి జీవితమే భారంగామారుతోంది.ముఖ్యంగా ప్రతి ఇంట్లో నిత్యం అవసరమైన బియ్యం ధరలు ఆకాశాన్నంటుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మంచిర్యాల జిల్లా మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు కిలో రూ.90 నుంచి రూ.100 వరకు పలుకుతున్నాయని,26 కిలోల బస్తా రూ.2,400 నుంచి రూ.2,500 వరకు విక్రయిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

--బియ్యం కొనాలంటేనే గుండెల్లో దడదడ !

నెలకు వచ్చే జీతంలో ఇంటి అద్దె,విద్యుత్ బిల్లులు, పిల్లల చదువులు,వైద్య ఖర్చులు పోను మిగిలే కొద్దిపాటి డబ్బుతో కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి మధ్యతరగతి ప్రజలది.ఇలాంటి పరిస్థితుల్లో బియ్యం ధరలు పెరగడంతో నెలవారీ కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోంది.నాణ్యమైన సన్నబియ్యం కొనుగోలు చేయలేక కొంతమంది పేద కుటుంబాలు తక్కువ ధరకు లభించే బియ్యం,నూకలతో సరిపెట్టుకుంటున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది.

--ఆరు కిలోల బియ్యంతో నెల గడిచేదెలా?

రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా ఒక్కొక్కరికి ఆరు కిలోల రేషన్ బియ్యం అందిస్తున్నప్పటికీ,అనేక కుటుంబాలకు ఆ బియ్యం సరిపోవడం లేదని వినియోగదారులు చెబుతున్నారు.మిగిలిన అవసరాల కోసం బహిరంగ మార్కెట్‌పై ఆధారపడాల్సి వస్తోంది.అక్కడ పెరిగిన ధరలు సామాన్యులకు మరింత భారంగా మారుతున్నాయి.పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం ఒకవైపు..బహిరంగ మార్కెట్లో అందుబాటులో లేని ధరలు మరోవైపు.. ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి.

--అధికారుల తనిఖీలకే పరిమితం!

నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ,అక్రమ నిల్వలు,కృత్రిమ కొరత సృష్టించడం,తూకాల్లో మోసాలు వంటి అంశాలపై సంబంధిత అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది.కానీ మంచిర్యాల మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?హోల్‌సేల్ వ్యాపారుల వద్ద ధరలను పరిశీలిస్తున్నారా?రిటైల్ దుకాణాల్లో విక్రయ ధరలను తనిఖీ చేస్తున్నారా?అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై ఎన్ని కేసులు నమోదు చేశారు?ఎంత మంది వ్యాపారులకు జరిమానా విధించారు అనే ప్రశ్నలు ప్రజల్లోవ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించడం మాత్రమే కాకుండా,మార్కెట్‌లో ధరల పెరుగుదలకు గల అసలు కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉంది.హోల్‌సేల్, రిటైల్ ధరల మధ్య వ్యత్యాసాన్ని పరిశీలించి,అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాలపై విచారణ చేపట్టాలి.నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

--సామాన్యుడికి ఆకలి రోదనలు!

నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల అనేది కేవలం మార్కెట్‌కు సంబంధించిన అంశం మాత్రమే కాదు.ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే సమస్య. మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి,బియ్యం ధరల పెరుగుదలకు గల కారణాలను ప్రజలకు వెల్లడించాలి.ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పారదర్శకత చూపాలి.లేకపోతే ధరల భారాన్ని భరించలేక సామాన్యుడి కంచంలో సన్నబియ్యం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

నాగభూషణ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

బాసర నవంబర్ 14 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ట్రాస్మా నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన గురుశ్రేష్ఠ అవార్డు ప్రదానోత్సవంలో బాసరలోని నాగభూషణ







పాఠశాల ప్రిన్సిపల్ జారికోటే బాబురావు, పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, శరత్ గైక్వాడ్, సంతోషం, వింధ్య ఉత్తమ ఉపాధ్యాయ (గురుశ్రేష్ఠ) అవార్డులు అందుకున్నారు. విద్యారంగంలో అందిస్తున్న సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని గుర్తించి నిర్వాహకులు వీరికి ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి, వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ట్రాస్మా స్టేట్ ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్ రావు, కోశాధికారి జయసింహ గౌడ్, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ఈ గుర్తింపు రావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలల దినోత్సవ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో చిల్డ్రన్ ఫ్రెండ్లీ గ్రామసభ

కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ సుష్మ భూమేష్

జన్నారం,నవంబర్14(ప్రజాజ్యోతి)
జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా శనివారం పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ





సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అధ్యక్షతన విద్యార్థులతో కలిసి చిల్డ్రన్ ఫ్రెండ్లీ గ్రామసభ నిర్వహించారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ-ఏఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ విద్యార్థులకు వారి హక్కులు బాధ్యతలు మంచి ఆరోగ్య అలవాట్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ చైర్ పర్సన్ మూల రేణుక ,వార్డు సభ్యులు అంజన్న, మోసిన్ ఖాన్ ,సుగుణ, సంతోష్, మహేందర్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేశం శ్రీకాంత్ బిల్ కలెక్టర్ అనిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

బీజేపీ భారీ నిరసన

తెలంగాణ చౌక్‌లో నల్లజెండాలతో ఆందోళన.. రాహుల్, రేవంత్ దిష్టిబొమ్మల దగ్ధం

కరీంనగర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
హైదరాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'ను వ్యతిరేకిస్తూ కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో శనివారం భారీ నిరసన చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య పెనుగులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు సాయిని మల్లేశంతో పాటు సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది 'భారత్ సమ్మిట్' కాదని, 'దేశవ్యతిరేక సమ్మిట్' అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ డ్రామాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని మండిపడ్డారు.ఈ నిరసనలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండలాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
కరీంనగర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతులు నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం,



బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, సంస్కారం, సృజనాత్మకతను అలవర్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ గున్నాల అర్చన విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో వేడుకలు విజయవంతమయ్యాయి.

ముప్పిరి తోట, లోకపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చైర్మన్లు.

ఎలిగేడు నవంబర్ 14 (ప్రజా జ్యోతి)
మండలంలోని ముప్పిరి తోట, లోకపేట గ్రామాల్లో సింగిల్ విండో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్యాల రమేష్ సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు సర్పంచులు రామిడి శైలజ వెంకటరామిరెడ్డి, జమున వేణు మాధవరావు, కప్పల ప్రవీణ్, మద్దెల రమాదేవి సంపత్, సింగిల్ విండో సీఈవో రవీందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

ర్యాకల్ దేవ్ పల్లిలో ఘనంగా బాలల గ్రామసభ.

ఎలిగేడు 14(ప్రజా జ్యోతి)
ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శి, కుక్క అశోక్ వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం జమున, అంగన్‌వాడీ టీచర్ ఓ దేశ్వరి,ఆశ వర్కర్ స్వరూప సిబ్బంది, , గ్రామస్తులు పాల్గొన్నారు.


బాలల భద్రత అందరి బాధ్యత ...సమస్యలు ఎదురైతే భయపడొద్దు..

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 14(ప్రజాజ్యోతి)
బాలల భద్రత, సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని



అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. పిల్లలు తమ హక్కులు, రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడ కుండా సంబంధిత అధికారులకు తెలియజే యాలని అన్నారు. బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని



పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చిన్నారులకు పలు సూచనలు చేశారుఅనం తరం పాలకుటీర్ సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు మరో ఐదేళ్లపాటు గుర్తింపు పొడిగింపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సంస్థ నిర్వహణ, పనితీరు, చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ కిట్లను అందించారు.కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ షో పిల్లలను విశేషంగా అలరించింది. చిన్నారులు ఉత్సాహంగా వేదుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, కమిటీ సభ్యులు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ తిరుప తిరావు, డీసీపీఓ పర్వీన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలలే భావి భారతానికి బలమైన పునాదులు!

- సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్
- గుల్లకోటలో ఘనంగా బాలల దినోత్సవ గ్రామసభ..

ఎండపల్లి, నవంబర్ 14, ప్రజాజ్యోతి
భావి భారత నిర్మాణంలో బాలలదే కీలకపాత్ర అని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తారని గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ గ్రామసభను శనివారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలపై నెహ్రూకు ఉన్న అపారమైన ప్రేమ, వారి భవిష్యత్తుపై ఆయన కన్న కలలు, ఆశయాలను విద్యార్థులకు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాద స్ఫూర్తితో ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించు కుని కష్టపడి చదవాలని సూచించారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, బాలల హక్కులు, బాధ్యతలు, విధివిధానా



లపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొమురయ్య, ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ రవి, వార్డు సభ్యులు మూల ప్రశాంత్, పాలకుర్తి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజు, ఉపాధ్యాయులు శిరీష, భూలక్ష్మి, పుష్పలత, సువర్ణ, గంగా జమున, ఆశా కార్యకర్తలు, సీఏలు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం దేవాలయంతో సమానం.. ప్రతి పుస్తకం ఓ మార్గదర్శి!

పెద్దపల్లిలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: కౌన్సిలర్ మొలుగూరి కమల్

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 14 ప్రజాజ్యోతి: విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని, పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని 3వ వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ మొలుగూరి కమల్ సరస్వతీ మాతకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ కార్యదర్శి ఎం. కనకలక్ష్మి గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత గ్రంథాలయాలను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ కార్యదర్శి ఎం. కనకలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయంతో సమానమని, ప్రతి పుస్తకం ఒక మార్గదర్శిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. పుస్తక పఠనాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. గఫార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు బి. కవిత, యూనుస్ ఖాద్రి, ఎం. భారతి, సిబ్బంది ఛ. స్వరూప, ఆర్. సంపత్, ఎం.డి. షేర్ ఖాన్, సదానందం, పాఠకులు, పాఠకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వేములవాడ పోలీసులు.

వేములవాడ,నవంబర్,14:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఈరోజు వేములవాడ



రూరల్ సర్కిల్ కార్యాలయంలో వేములవా డపోలీసులఆధ్వర్యంలోట్రాన్స్‌జెండర్లతోప్ రత్యేకసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ డీఎస్పీశ్రీనివాసు లుమాట్లాడుతూ.వేములవాడశ్రీరాజరాజే శ్వర స్వామి ఆలయంతో పాటు ఇతర దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలపై ఫిర్యాదులు అందితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..
ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వారి గౌరవానికి భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తించినా, వేధించినా, దూషించినా లేదా ఉపాధి, సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు.
ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా తమ సమస్యలను తెలియజేసి న్యాయం పొందవచ్చని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లను ఎవరైనా వేధించినా, అవమానించినా లేదా వారి హక్కులకు భంగం కలిగించినా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్, 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసమావేశంలో వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్,రూరల్ సి.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పారమిత విద్యాసంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)
స్థానిక నగరంలోని విద్యాసంస్థలల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రాంగణాలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారిలో ఆనందోత్సాహాలను నింపే లక్ష్యంతో పాఠశాలల ప్రాంగణాల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ ఫెస్టివల్, క్విజ్ పోటీలు, వివిధ రకాల వినోదభరితమైన ఆటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు ఇష్టమైన ఆహార పదార్థాలను అస్వాదించారు. క్విజ్ పోటీల ద్వారా తమ జ్ఞానాన్ని ప్రదర్శించగా, ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు



45 ఏళ్లు దాటిన వారు అప్రమత్తంగా ఉండాలి

ఆరు నెలలకోసారి మధుమేహ పరీక్షలు చేసుకోవాలి: డాక్టర్ రమేష్ రెడ్డి

మెట్ పల్లి, నవంబర్ 14, ప్రజాజ్యోతి
మధుమేహంపై నిర్లక్ష్యం వహిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవని,



ముందస్తు పరీక్షలతోనే వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చని మెట్ పల్లి సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జి. రమేష్ రెడ్డి (ఎండీ) సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆసుపత్రిలో మధుమేహ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలని, వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని తెలిపారు. ముఖ్యంగా 45 ఏళ్లు దాటిన వారు ప్రతి ఆరు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహాన్ని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి తీవ్రతను నియంత్రించవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామంతో మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చని వివరించారు.

ఎంపీ నిధులతో ఆలయానికి ప్రహరీ గోడ

సాతారంలో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

మల్లాపూర్, నవంబర్ 14, ప్రజాజ్యోతి
మండలంలోని సాతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి



రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు చేపట్టనున్న నిర్మాణ పనులకు బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, కిషన్ మోర్చా అధ్యక్షుడు కురుమ రాజారెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం మల్లేష్, బూత్ అధ్యక్షుడు చిన్న శేషు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి, ముత్యాల గంగారాజం, బీజేపీ కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, విద్య, భద్రతపై ప్రత్యేక గ్రామసభ

బాలల సమస్యలపై ఆరా.. బాల్య వివాహాల నివారణపై అవగాహన

కోనరావుపేట, నవంబర్. 14(ప్రజాజ్యోతి)
బాలల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రాధాన్యత, బాలల భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ అధ్యక్షతన బాలబాలికలతో ఈ ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామంలోని బాలబాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్య, ఆరోగ్యం, రక్షణ, బాలల హక్కులు తదితర అంశాలపై వారితో చర్చించారు. ప్రతి చిన్నారికి విద్యను అందించడం, బాలల హక్కులను కాపాడడం, వారికి సురక్షితమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.
అదేవిధంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ, బాల్య వివాహాలను పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాలికలు, బాలురు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే పెద్దలు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, బాలబాలికలు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని, చిన్నతనం నుంచే మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మొకనపెల్లి బాలరాజు,రేగుల పద్మ,పంచాయతీ కార్యదర్శి, రజిత,జిన్నా అర్జున్,మహిళా సంఘం మండల అధ్యక్షురాలు,చిద్రవేణి భవిష్య, సిఏ వామ మహిత, ఆశా వర్కర్ కనకలక్ష్మి,కారోబార్ వెంకటేష్, పంపు ఆపరేటర్, గ్రామంలోని బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.



బాలలు రోల్ మోడల్స్‌గా ఎదగాలి

చిన్నారులతో కలిసి నృత్యం చేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):
బాలలు తమకు తామే ఆదర్శంగా నిలవడమే కాకుండా, ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా శనివారం హనుమకొండ సుబేదారిలోని అసుంత నిలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. బాలలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చైల్డ్ కేర్ సంస్థల్లో అధికారులు నిర్వహించే తనిఖీల సమయంలో వారిని స్నేహితులుగా భావించి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని కోరారు.



బాల్యవివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సంరక్షణ అవసరమైన పిల్లలకు సహాయం అందించేందుకు చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

చిన్నారులతో కలెక్టర్ సందడి:

వేడుకల్లో భాగంగా బాలికలు తమతో కలిసి నృత్యం చేయాలని కోరడంతో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వారితో కలిసి నృత్యం చేశారు. దీంతో చిన్నారుల ఆనందం రెట్టింపైంది. అనంతరం వారితో కలిసి సెల్ఫీలు దిగారు. నిలయంలోని వసతులను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ చలికాలంలో బాలికలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ అనిల్ చందర్ రావు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు వివిధ శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రచార రథం ప్రారంభం:

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, సీడబ్ల్యూసీ మాజీ చైర్‌పర్సన్లు మండల పరశురాములు, అనితారెడ్డి, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ సీహెచ్. అవంతి, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ఇన్‌చార్జి డీసీపీఓ ఎస్. ప్రవీణ్ కుమార్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్, ఫాదర్ కోషి, ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ తదితరులు పాల్గొన్నారు.

కుంకుమేశ్వరుడికి రెండు కిలోల వెండి ఆభరణాలు

దాతలను ప్రోత్సహించిన మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు

పరకాల, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):
పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు రెండు కిలోల వెండి ఆభరణాలను సమర్పించనున్నారు. సుమారు రూ.5 లక్షల విలువైన





ఈ ఆభరణాలను కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 16న స్వామివారికి అందజేయనున్నారు. మేకల సంధ్యారాణి–శ్రీధర్ దంపతులు ఒక కిలో, ఎర్రబెల్లి మంజుల–భాస్కర్ రెడ్డి దంపతులు మరో కిలో వెండి ఆభరణాలను సమర్పించనున్నారు.దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో దాతలను ప్రోత్సహించడం విశేషం. ఆయన ఆధ్వర్యంలో పంశానుగత అర్చకులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, సంపత్ కుమార్ శర్మ సమక్షంలో ఆభరణాలను సమర్పించనున్నారు. ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు సమక్షంలో ఆభరణాలను అధికారికంగా ఆలయానికి అందజేసి రికార్డుల్లో నమోదు చేయనున్నారు.ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు తమ వంతు సహకారం అందించాలని గందె వెంకటేశ్వర్లు కోరారు. స్వామివారి సేవకు పదవులతో సంబంధం లేదని, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

చీఫ్ కమిషనర్ ను కలిసిన జిల్లా కలెక్టర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):
సీనియర్ సిటిజన్ కమిషన్ చీఫ్ కమిషనర్ జస్టిస్ ఈద తిరుమల దేవి



శనివారం రోజున హనుమకొండకు సమీక్ష సమావేశం నిమిత్తం రాగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

పదో తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

షైన్ స్కాలర్‌షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించేందుకు షైన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం షైన్ స్కాలర్‌షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కళాశాల వైరన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. పదో తరగతి చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు అందించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతోపాటు వారి విద్యా సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు పరీక్ష ఉపయోగపడుతుందన్నారు.
ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హనుమకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాల సీబీ క్యాంపస్‌లో పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలు, రిజిస్ట్రేషన్ల కోసం 8886691970, 8886691973 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళులు

పరకాల,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, బీఎల్ఏలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరుతడి పంటలపై అనాసక్తి..

వరి సాగుకే అన్నదాతల ప్రాధాన్యం

నీటి ఎద్దడి ముప్పు తెలిసినా వరి సాగుపైనే రైతుల ఆశలు

ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ భరోసా లేక అన్నదాతల వెనుకడుగు

మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా నారుమళ్ల ఏర్పాట్లు

భీమదేవరపల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి:
సాగునీటి లభ్యత తగ్గనుందన్న హెచ్చరికలు.. ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలన్న అధికారుల సూచనలు రైతుల చెవికెక్కడం లేదు. నీటి ఎద్దడి ముంచుకొస్తున్నా వరి సాగుపైనే ఆశలు పెట్టుకుంటున్నారు. ఆరుతడి పంటల సాగుతో మేలు జరుగుతుందని చెబుతున్నా.. ఆచరణలో మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా రానున్న యాసంగిలోనూ వరి సాగుకే రైతులు మొగ్గుచూపుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే దుక్కులు దున్ని నారుమళ్లు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

వరి వైపే మొగ్గు..

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు, భూగర్భ జలాల లభ్యతపై అనిశ్చితి నెలకొనే అవకాశాలున్నాయి. బోరుబావుల నీటిమట్టాలు పడిపోతే సాగుకు ఇబ్బందులు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అయినా రైతులు వెయ్యి పది,ఆర్ ఎన్ ఆర్ రకం వరి సాగుకే ప్రాధాన్యమిస్తున్నారు. మూడు నెలల్లో పంట చేతికొస్తుందనే అంచనాతో నారుమళ్లకు సన్నద్ధమవుతున్నారు.

ప్రత్యామ్నాయంపై సందిగ్ధం..

పెసర, మినుము, కంది, శనగ, సజ్జ వంటి ఆరుతడి పంటలతో పాటు కూరగాయలు సాగు చేయాలని



అధికారులు సూచిస్తున్నారు. అయితే వాటి సాగు ఖర్చులు, దిగుబడి, మార్కెట్ ధరలపై రైతులకు సరైన అవగాహన లేదు. పంట పండించిన తర్వాత గిట్టుబాటు ధర లభిస్తుందన్న నమ్మకం లేకపోవడం వారిని ఆలోచనలో పడేస్తోంది. దీనికి తోడు కోతులు, అడవి జంతువుల బెడద మరో సమస్యగా మారింది.

వరి పండితేనే భరోసా..

వరి సాగుతో ఇంటికి అవసరమైన బియ్యం సమకూరుతాయని, మిగిలిన ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. ఆరుతడి పంటల్లో లాభనష్టాలపై స్పష్టత లేకపోవడంతో తెలిసిన సాగువైపే అడుగులు వేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేయాలని చెప్పడం వరకే పరిమితం కాకుండా.. వాటి సాగు విధానం, పెట్టుబడి, దిగుబడి, కొనుగోలు ధరపై అధికారులు రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. లేదంటే నీటి ఎద్దడి హెచ్చరికలు కాగితాలకే పరిమితమై.. రైతులు మళ్లీ వరి సాగు ఉచ్చులో చిక్కుకునే ప్రమాదం ఉంది.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల

రాయపర్తి , నవంబర్ 14:ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి (బాలల



దినోత్సవం) పురస్కరించుకుని శనివారం రాయపర్తి మండలం కొత్తూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలోబాల గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల మాట్లాడుతూ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే అమితమైన ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగాజరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారికి నాణ్యమైన విద్యతో పాటు రక్షణ కల్పించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు.బాలల చట్టాలపై ప్రత్యేక అవగాహన: ఈగ్రామసభలోబాలబాలికలకు ఉన్న రాజ్యాంగబద్ధమైన హక్కులు మరియు రక్షణ చట్టాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా: పోక్సో చట్టం 2012 బాల్య వివాహాల నిరోధక చట్టం – 2006 బాల కార్మిక నిరోధక చట్టం – 1986 బాలల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం (ఆర్ టి ఐ) – 2009 బాలల హక్కుల పరిరక్షణ చట్టం – 2005★ పై చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ, బాలబాలికలకు ఎక్కడైనా, ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదురైనా ఏమాత్రం భయపడకుండా వెంటనే ★చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎండి ఆస్మా, గ్రామ జిపిఓ విజేందర్, ఉపాధ్యాయులు అనురాధ, రమాదేవి, చారి, ప్రకాష్, అంగన్‌వాడీ టీచర్లు దొమ్మటి విద్యావతి, నోముల రమాదేవి, కందికట్ల అమల దేవి, అన్నబత్తుల విజయ కుమారి, వివోఏ గుడ్ల యాక లక్ష్మి ,కారోబార్ కందికట్ల సురేష్ ఆశా వర్కర్ కందికట్ల నరసమ్మగ్రామ పంచాయతీ సిబ్బంది తాటికాయల బాబు కందికట్ల లైలాతాటికాయల భాస్కర్ తోపాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కమిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

దాతల సహకారం అభినందనీయం : సర్పంచ్ చింత రవి

దేవరుప్పుల, నవంబర్ 14(ప్రజాజ్యోతి):
గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి గ్రామస్తులు చూపుతున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ చింత రవి అన్నారు.మండలంలోని



కామారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం కమిటీ హాల్ నిర్మాణానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు మారేపల్లి మురళి అధ్యక్షత నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ చింత రవి పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ మాలధారణ స్వాములకు అన్ని విధాలుగా సహకరించే ఈ నిర్మాణానికి పూనుకోవడం మంచి శుభపరిణామం అన్నారు.హాల్‌ను నిర్మించడానికి దాతలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. గ్రామ ప్రజలు భక్తుల సౌకర్యార్థం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు సభ్యులు ఎల్లబోయిన గిరి యాదవ్, లింగాల హరీష్, చింత అశోక్, గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

34 వ డివిజన్ లో బోర్వెల్ ను రిపేర్ చేయించిన మేరుగు అశోక్

వరంగల్ తూర్పు నవంబర్ 14 ప్రజా జ్యోతి:
35వ డివిజన్ స్వతంత్ర (ఇండిపెండెంట్) కార్పొరేటర్ అభ్యర్థి మెరుగు అశోక్ తన సొంత ఖర్చులతో 34వ డివిజన్‌లోని భూపేష్ నగర్‌లో మరమ్మతుకు



గురైన బోర్వెల్‌ను బాగు చేయించారు. గత కొన్ని రోజులుగా బోరు పనిచేయక పోవడంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మెరుగు అశోక్ వెంటనే స్పందించి, మెకానిక్‌లను పిలిపించి బోరు మరమ్మతు పనులను దగ్గరుండి పూర్తి చేయించారు. ప్రజల అవసరాలను గుర్తించి ముందుకు రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబజ్జూరి అంజయ్య,ఎమ్ డి మస్తాన్,పోకల రోషన్ , దయాసాగర్,స్థానిక పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు

భీమదేవరపల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి :
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకునిమండలం లోని ధర్మారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ గోపగోని తిరుపతి గౌడ్ పాల్గొని విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని హితవు పలికారు. బాలవికాస కార్యక్రమాల ద్వారా పిల్లల్లో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి విలువలను అలవర్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



తాళ్ల వెల్లంలలో జోగు దుర్గమ్మ కుటుంబాన్ని పరామర్శించిన దైద రవీందర్

నల్లగొండ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నకిరేకల్ నియోజకవర్గం: చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోగు లింగస్వామి మాతృమూర్తి జోగు దుర్గమ్మ



ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించారు.
ఈ సందర్భంగా దుర్గమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఉపసర్పంచ్ పాముునుగుల్ల సునీత, బుచ్చి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు చంద్రమౌళి, జంపాల వినయ్, ఏర్పుల విజయ్, అక్కెనపల్లి ఆనంద్, దొడ్డి ముత్తయ్య, నకరకంటి నరేష్, నక్క పెద్ద సైదులు, జోగు ఎల్లయ్య, జోగు నరసింహ, ఏర్పుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మాలధారణ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దైద రవీందర్



నల్లగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో వారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్ల పంపిణీ

నల్లగొండ నవంబర్ 14: (ప్రజ జ్యోతి ప్రతినిధి)
శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బెల్లి వీరభద్రం, పదో వార్డు సభ్యులు రాయవరపు గోపి, గ్రామ కాంగ్రెస్ శాఖ ఉపాధ్యక్షులు పోయిలపాక సురేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గోల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డా. కొర్ర కిషన్ నాయక్

మల్లేపల్లి, నవంబర్ 14,(ప్రజాజ్యోతి):
సమాచార హక్కు చట్టం–2005పై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, సమాచార హక్కు కార్యకర్తల సంఘం (ఆర్టిఐఏఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ అన్నారు. విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ (వీడీఎస్) ఆధ్వర్యంలో డా. బాషా చౌహాన్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలకమన్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని పొందడం ప్రతి పౌరుడి హక్కు అని, చట్టంలోని నిబంధనలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకొని సామాజిక అభివృద్ధిలో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా పారదర్శక పాలనకు బాటలు వేయవచ్చన్నారు. కార్యక్రమంలో డా. బాషా చౌహాన్, ఎన్. శాంతి, బి. నిహారిక, కె. కవిత, లహరితో పాటు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

విద్యా సంస్కరణలు చారిత్రాత్మకం

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యా విధానానికి స్వాగతం

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, గుర్రపు తండ సర్పంచ్ సేవ నాయక్



మల్లేపల్లి, నవంబర్ 14, (ప్రజా జ్యోతి): తెలంగాణలో నర్సరీ నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న విద్యా సంస్కరణలు చారిత్రాత్మకమని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, గుర్రపు తండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర విద్యారంగంలో నూతన మార్పులకు దోహదపడతాయన్నారు. పదో తరగతి తర్వాత చదువులు ఆగిపోకుండా పన్నెండో తరగతి వరకు నిరంతర విద్యను అందించే విధానం అమలు చేయాలనే నిర్ణయం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలతో పాటు బాలికల విద్యాభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని, తెలంగాణను విద్యారంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎన్ఎస్‌యూఐ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

వినూత్నంగా బాలల గ్రామసభ

చిన్నారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక.. నూతన ఒరవడికి శ్రీకారం

నోములలో ఘనంగా బాలల గ్రామసభ.. విద్యార్థులతో ముఖాముఖిగా అధికారులు

నల్లగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలల గ్రామసభను వినూత్నంగా, ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎంపీడీవో జి. బ్రహ్మచారి హాజరై విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. జనాభాలో సుమారు 35 శాతం ఉన్న బాలల సమస్యలను గుర్తించి, వారి హక్కులకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బాలల గ్రామసభలను నిర్వహిస్తోందన్నారు. చిన్నారుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ఈ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బాలల గ్రామసభలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ నాగయ్య పాఠశాలల్లో డ్రాపౌట్ల నివారణ, బడిలో చేరని పిల్లల అంశాలపై అవగాహన కల్పించగా, ఐసీడీఎస్ భవాని బాల్యవివాహాల నిర్మూలన, లింగ సమానత్వంపై వివరించారు. హెడ్ కానిస్టేబుల్ సైబర్ నేరాలు, డ్రైవింగ్ నిబంధనలు, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు తమ



సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య, ద్రాపౌట్ల నివారణ, బాల్యవివాహాల అరికట్టడం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల సూచనల ఆధారంగా ప్రత్యేక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు. తదుపరి గ్రామసభలో తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను చర్చిస్తామని వెల్లడించారు.
చిన్నారుల సమస్యలను వినడమే కాకుండా, గ్రామ అభివృద్ధి నిర్ణయాల్లో వారికి భాగస్వామ్యం కల్పించే దిశగా నిర్వహించిన ఈ బాలల గ్రామసభ నూతన ఒరవడికి నాంది పలికింది. బాలల హక్కులు, భద్రత, విద్య, సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో దీప్తి సర్పంచ్ కిరణ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చెలమరాజు, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఎంపీఓ రజిత, పీఎస్ రమేష్, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాధవరం కలాన్‌లో గ్రామీణ పల్లె దవాఖానా ప్రారంభం

నల్లగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
శాలిగౌరారం: తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ గ్రామంలో గ్రామీణ పల్లె దవాఖానాను ఘనంగా ప్రారంభించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తోటకూరి పరుశరాములు ముఖ్య అతిథిగా పాల్గొని పల్లె దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో పల్లె దవాఖానాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు ప్రాథమిక వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందేందుకు ఈ దవాఖానాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకన్న, సీహెచ్ఎన్ఓ రవి, పీఏసీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి మురళి, మాజీ జెడ్పీటీసీ నోముల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నోముల జనార్ధన్, గ్రామ కార్యదర్శి బండారి శివ, ఇటుకులపహాడు ఉపసర్పంచ్ సుల్తాన్ ఎల్లయ్య, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, శాలిగౌరారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇందనూరు శ్రీను, వార్డు సభ్యులు మాధగోని సైదులు, వినీత నాగరాజు, దాసరి మానస, మామిడి





రాజశేఖర్, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను చేరువ చేయడంలో పల్లె దవాఖానాలు మరింత దోహదపడనున్నాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

జీనియస్ పాఠశాల లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన

భువనగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల,జీవితంలో గెలుపు ఓటములు సమానంగా తీసుకునే తత్వం ఏర్పడు తుంద ని, జాగృతి విద్యాసంస్థల చైర్మన్ జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ డా, బి,సూర్యనారాయణ రెడ్డి అన్నారు.14 నవంబర్ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం పాఠశాల,ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారికి బంగారు వెండి, పత కాలు ట్రోఫీలు అందజేసి మాట్లాడారు అదేవిధంగా పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు వ్యాయామం యోగ



లాంటి వాటిని నిత్య సాధన చేయడం వల్ల వారి మేధస్సు పెంపొందు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి సుచరిత ఏవో జి రవి కోఆర్డినేటర్స్ విజయ పద్మావతి ఫాతిమా జయ రాణి మరియు సునీత రాణి జయచిత్ర ప్రసాద్ పీఈటీలు కే,శ్రీకాంత్ కే కృష్ణ జి వనజ కే,మౌనిష తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి

పోక్సో, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీనియర్ సివిల్ జడ్జి మంజుల

నల్లగొండ నవంబర్ 14: (ప్రజా జ్యోతి ప్రతినిధి)
మూసీ ప్రాజెక్ట్,: విద్యార్థి దశ నుంచే ప్రాథమిక హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూచించారు. నల్గొండ జిల్లా మూసీ ప్రాజెక్ట్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వివరించారు. ఎలాంటి





శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జడ్జి మంజుల మాట్లాడుతూ పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ఆపద ఎదురైనా పోలీసుల సహాయం ఎలా పొందాలి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలోని నిర్వహణ సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించిన ఆమె, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను కూడా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల విద్యాశాఖ అధికారి కే. బిక్షమయ్య, న్యాయవాదులు గోవిందరాజులు, వెంకన్న, ఉదయ్ కుమార్, టైపిస్ట్ సుజాత, పాఠశాల ప్రిన్సిపాల్ వి. సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

కోదాడ టౌన్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ది చాంప్స్) స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన అనంతరం నారాయణ స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి



క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు శారీరక దృఢత్వం, మానసిక వికాసం, మెదడు చురుకుదనం పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ–కిడ్స్ కోఆర్డినేటర్ మహేశ్వరి, ఏఓ వీరారెడ్డి, సెగ్మెంట్ హెడ్స్ రమణయ్య,సలీమా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

16వ వారానికి చేరిన హనుమాన్ చాలీసా పారాయణం

కొండమల్లేపల్లిలో భక్తుల ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, నవంబర్ 14,(ప్రజాజ్యోతి):
పట్టణంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అంజనేయస్వామి, అయ్యప్ప దేవాలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం వైభవంగా జరిగింది. విశ్వహిందూ పరిషత్, హనుమాన్ శక్తి జాగరణ సమితి, గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో గత 16 వారాలుగా ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా



స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు ప్రదక్షిణలు చేసి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. పురోహితులు పాల లగణపతి శర్మ, హనుమాన్ గురుస్వామి భక్తుల పరమ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు, వింజమూరు సత్యనారాయణ, ఏరుకొండ రాము, నేలంటి వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఉప్పల సరస్వతి, నారాయణ, వెంకటేష్, మహేశ్వర్‌రెడ్డి, జయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్.జి. కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నల్లగొండ నవంబర్ 14: (ప్రజా జ్యోతి ప్రతినిధి)
శాలి గౌరారం మండలం నవంబర్ 14న ఎన్.జి. కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రం–1లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారత ప్రధానమంత్రి, జాతీయ నాయకుల వేషధారణలో అలరించి సందడి చేశారు.
ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సంకటి లింగయ్య, ఉపసర్పంచ్ ఓగోటి శంకర్, వార్డు సభ్యుడు పుట్ట యాదయ్య, గ్రామ పెద్దలు గంట్ల వేణుగోపాల్ రెడ్డి, సంకటి మల్లయ్య, సంకటి రవి, సంకటి కిషోర్ తదితరులు హాజరై చిన్నారులను అభినందించారు.
అలాగే అంగన్‌వాడీ టీచర్లు ఓగోటి నీలిమ, గంట్ల ఇంద్ర, పుట్ట పద్మతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

గరిడేపల్లి,నవంబర్ 14(ప్రజా జ్యోతి):
హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్న నేపథ్యంలో తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించిం ది.ఈ మేరకు జిల్లా నాయకుడు గుర్రం నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్న నాయకుడి ని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే నని మండిపడ్డారు.అరెస్టులు, నిర్బంధాలతో వికలాంగుల ఉద్యమాలను అడ్డుకోలేరని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటువంటి చర్యలతో ఉద్యమాల ను ఆపలేరని స్పష్టం చేశారు. వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలు,బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.వికలాంగుల హక్కులు సాధించే వరకు,ఎన్నికల హామీలు అమలయ్యే వరకు ఆయన నాయకత్వంలో తమ పోరాటం కొనసాగుతుందని నరేష్ రెడ్డి స్పష్టం చేశారు.



బాల్కొండ వాసులకు అత్యంత గౌరవం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 14:
ఉమ్మడి జిల్లా నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టానికి వివిధ ప్రాంతాలకు బాద్యులని నియమించడం జరిగిందని ఉమ్మడి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టం(ఆర్. టి. ఐ) అధ్యక్షులు,ఉపాధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు, డాక్టర్ పవన్ కుమార్ శనివారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలలో పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలో మానవ హక్కులకోసం అలాగే సమాచార హక్కు చట్టం పరిధిలో ప్రజా సమస్యలపై స్పందించే నిస్వార్థులని గుర్తించడం జరిగిందని వారు వివరించారు.ఉమ్మడి జిల్లా లోని వివిధ అసెంబ్లీ నియోజక వర్గలతో పాటు మండలాలకు నియామకాలు పొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి, కామారెడ్డి జిల్లా కేంద్రం అధ్యక్షులుగా రాజ్ కుమార్(కామారెడ్డి) ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా లింగం,(లింగం పేట్)మద్నూరు బిచ్కుంద అధ్యక్షులుగా రమేష్,(బిచ్ కొండ)బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్, (బోధ న్) ఉ మ్మ డి నిజామాబాదు జిల్లా కార్యవర్గ సభ్యులుగా జంగము జగదేశ్వర్ (బాల్కొండ) బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గా కాలరవి(బాల్కొండ), కమ్మర్పల్లి మోర్తాడ్ మండలాలకు అధ్యక్షులుగా కుండ శేఖర్ (పాలెం), బాల్కొండ మండల అధ్యక్షులుగా తోటనవీన్ (బాల్కొండ) నియమించడం జరిగిందని వారు వివరించారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు, పవన్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లోని మనవ హక్కుల సంరక్షణ తో పాటు వివిధ కార్యాలయాల్లో పౌర హక్కుల సమాచారం కోరేందుకు ఆర్టిఐ చట్టం పరిధిలో సమాచారం కోరాలని ఈ సందర్భంగా నియామం పొందిన బాధ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కామారెడ్డి రెండు జిల్లాల స్థాయి ఒకరోజు సెమినార్ ను నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో నియామకం పొందిన బాధ్యులు తమ బాధ్యతలపై సెమినర్ లో వివరించడం జరుగుతుందని,ఈ సెమినార్ లో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు శ్రీనివాసరావు గారు తో పాటు ఇతర అధికారులతో పాటు హైకోర్టు న్యాయవాదులు పాల్గొనచు న్నారని నర్సింగ్ రావు పవన్ కుమార్ వివరించారు.



బోధన్ పట్టణంలో రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా

ఈ నెల 16వ తేదీ నుంచి నూతన విధానం అమలు

బోధన్,(ప్రజా జ్యోతి) నవంబర్ 14:
పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు కీలక సమాచారం అందించారు. ఎలినో ప్రభావంతో నీటి మట్టం తగ్గడం, మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ఈ నెల 16వ తేదీ సోమవారం నుంచి బోధన్ మున్సిపాలిటీ పరిధిలో రోజు విడిచి రోజు తాగునీటిని సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డుల వారీగా ప్రత్యేక షెడ్యూల్ రూపొందించి నీటి సరఫరా చేపట్టనున్నట్లు తెలిపారు. నీటి కొరత దృష్ట్యా పట్టణ ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ కుళాయిలకు బూస్టింగ్ మోటార్లు బిగిస్తే జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.



భార్య చనిపోయినట్లు ఫేక్ సర్టిఫికేట్లు సృష్టించి ప్లాట్ అమ్మేసిన భర్త అరెస్ట్

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన మోసం
నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి.

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 14:
ఆర్మూర్ మండల కేంద్రంలోని భార్య బతికే ఉన్నప్పటికీ,ఆమె చనిపోయినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి కోట్లాది విలువైన స్థలాన్ని అక్రమంగా విక్రయించిన ఘటన ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆర్మూర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆర్మూర్ పెర్కిట్ ప్రాంతానికి చెందిన దేశాయిపేట రవికి 2017లో గీతాంజలితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (మోక్షిత్) కలడు. భార్యాభర్తల మధ్య



గొడవలు రావడంతో గీతాంజలి తన కుమారుడితో కలిసి వేరుగా తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది.అయితే ఆర్మూర్ నగరంలోని కోటర్మూర్ ప్రాంతంలో సర్వే నంబర్ 212/అ, 212/ఆ, లేఅవుట్ ప్లాట్ నంబర్ 4 లో భార్య గీతాంజలి పేరు మీద ఉన్న సుమారు 267 గజాల స్థలాన్ని ఎలాగైనా కాజేయాలని రవి పథకం పన్నాడు. తాను ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తుండ టంతో, ఆ అనుభసంతో తన ఆఫీసు కంప్యూటర్‌లోనే భార్య గీతాంజలి చనిపోయి నట్లు ఫేక్ డెత్ సర్టిఫికెట్ సృష్టించాడు.అంత టితో ఆగకుండా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో భార్య చనిపోయినట్టు మరణ వాంగ్మూల ధ్రువీకరణ పత్రాలు, తద్వారా అప్పటి ఎమ్మార్వో కార్యాలయం నుండి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందాడు. ఇద్దరిని సాక్షులుగా పెట్టి, భార్య పేరు మీద ఉన్న ఆ ప్లాటును 2025లో తన తల్లి లక్ష్మీబాయి పేరిట ఆర్మూర్ సబ్-రిజిస్టర్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేయించాడు.ఆ తర్వాత ఆ స్థలాన్ని మరొకరికి రూ. 15 లక్షలకు సేల్ డీడ్ రూపంలో అమ్మేశాడు. అంతేకాకుండా, ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ పొందే ఉద్దేశంతోనూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది.ఈ మోసానికి పాల్పడిన నిందితుడు దేశాయిపేట రవి (తండ్రి పేరు: శంకర్‌ప్ప, వయసు: 45 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్, నివాసం: పెర్కిట్, ఆర్మూర్) ను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో పోలీసులు మీడియాకు ప్రెస్ నోట్‌ను ప్రదర్శించి వివరాలు వివరించారు.

శబ్దిపూర్‌లో ఘనంగా బాలల గ్రామసభ

చిన్నారుల హక్కులు, సంక్షేమంపై చర్చ!
బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహణ..
పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా బాలల



గ్రామసభను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల హక్కులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం, భద్రతతో పాటు వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ గ్రామసభలో చర్చించారు. బాలల భాగస్వామ్యంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు సెక్రటరీ లింగం పాల్గొని బాలల గ్రామసభకు అధ్యక్షత వహించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడంతో పాటు వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామస్థాయిలో కృషి చేయాలని సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రామసభలో విద్యార్థుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని పిల్లల సమస్యలు, పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, బాలల ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు ఆర్. గంగమణి, లక్ష్మి, స్వామి, బాబవ్వ, గరిగే రాజగౌడ్, పాస్తాం యాదమ్మ, బాలగౌడ్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యా



యులు శ్రీనివాస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వసమాల, భాగ్యలక్ష్మి, విద్యార్థులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించా లని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి బాటలు వేయడమే బాలల గ్రామసభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

కోటల్ పల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)
కోటల్ పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను చిన్నారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా





సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విద్య, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బచ్చగారి గోపాల్, వార్డు సభ్యులు కల్లూరి గంగయ్య, బచ్చగారి రమేష్, జొనకంటి బాలయ్య, అకుల గీత, లింగం, జొనకంటి లత లింగం, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకరపు దేవలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సురేఖ, రాజలింగం, కల్లూరి రాజయ్య, అకుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, అభివృద్ధి పనులపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 823 ఇళ్లను ప్రతిపాదించగా, కేవలం 207 ఇళ్లకు మాత్రమే మంజూరు లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన 616 ఇళ్లను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఎల్-1 జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారులకు సైతం ఇళ్ల మంజూరులో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఏఐ ఫోటో క్యాప్చరింగ్ పేరుతో ప్రక్రియను జాప్యం చేస్తుండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఎమ్మెల్యే కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తయినప్పటికీ, రైస్ మిల్లర్లు లారీ లోడ్లను సకాలంలో తీసుకోవడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి తూకం వేసిన తర్వాత గోదాములకు లేదా రైస్ మిల్లులకు తరలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైస్ మిల్లులకు ప్రభుత్వం నుంచి టార్గెట్లు కేటాయించలేదనే కారణంతో ధాన్యాన్ని తీసుకోవడం లేదని తెలిపారు. దీంతో కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అకాల వర్షాలు కురిసినప్పుడు ధాన్యం తడవకుండా గన్నీ బ్యాగులు, అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యాన్ని నిల్వ



చేసుకునేందుకు సరిపడా గోదాం సదుపాయాలు కల్పించాలని కోరారు.పంటలు వేసిన తర్వాత విద్యుత్ అంతరాయం ఏర్పడిన పుడు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని MLA చింత ప్రభాకర్ గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పుల కారణంగా ఈసారి వరి దిగుబడి కూడా తగ్గిందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని త్వరగా విక్రయించి తమ వ్యవసాయ పనులు కొనసాగించుకోవాలనుకుంటున్న తరుణంలో కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని తెలిపారు.
మామిడిపల్లి గ్రామంలోని ఈద్గా స్థల సమస్యను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంట పక్కన ఉన్న స్థలానికి సంబంధించి ఇప్పటికే ఫైల్ ప్రక్రియ పూర్తయిందని, తహసీల్దార్ భౌతికంగా పరిశీలించి సర్వే కూడా నిర్వహించారని తెలిపారు. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు మట్టిని రోడ్డు నిర్మాణ పనుల పనుల్లో మట్టిని తరలించడం వల్ల అక్కడ పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో ప్రార్థనలు నిర్వహించుకో వడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పరిష్కరించా లని ఎమ్మెల్యే కోరగా, దానికి బదులుగా మరోచోట అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయి స్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మునిదేవుని పల్లి గ్రామంలో టీజీఐఐసీ ద్వారా భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి పరిహారం చెల్లించకముందే ప్రైవేటు వ్యక్తులతో సర్వేలు చేయిస్తూ పనులు ముందుకు తీసుకెళ్తు న్నారని ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులందరికీ పూర్తి పరిహారం అందించిన తర్వాతే తదుపరి పనులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో గ్రామానికి అవసరమయ్యే కనీస మౌలిక సదుపాయాల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించి ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఆరూర్ గ్రామంలో టీజీఐఐసీ ద్వారా చేపడుతున్న భూసేకరణలో భాగంగా ఆలయాలు, కుంటలు కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని కుంటలు భవిష్యత్తులో భూగర్భ జలాల స్థిరత్వానికి ఎంతో ఉపయోగపడతా యని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని భూములను భూసేక రణలో కలిపేసి గ్రామానికి అవసరమైన స్థలాలు లేకుండా చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో గ్రామానికి స్మశానవాటిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా స్థలం లేకుండా పోయే ప్రమాదం ఉందని. కాబట్టి ఆలయాలు, కుంటలు, స్మశానవాటికతో పాటు గ్రామానికి అవసరమైన కనీస సదుపాయాల కోసం భూమిని మినహాయించాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టౌన్ ప్లానింగ్ మ్యాప్ ప్రకారం ఎక్కడైతే 60 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 60 అడుగులు, ఎక్కడైతే 80 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 80 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా అంచనాల్లో పొందుపరి చిన విధంగా డివైడర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తూ రోడ్డు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్‌ను కోరారు. సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు నిర్మిస్తున్న ఆరు వరుసల రహదారి పనుల్లో భాగంగా సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పోతిరెడ్డిపల్లి స్మశానవాటికలో సగానికి పైగా స్థలం రోడ్డు నిర్మాణంలో కలిసిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్మశానవాటిక వెనుక భాగంలో ఉన్న నాలాపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భూమిని సమకూర్చి స్మశానవాటికకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అవసర మైన నిర్మాణాలను ఎన్‌హెచ్ఏఐ అధికారుల ద్వారానే చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా సంగారెడ్డి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ఏఐ అధికా రులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. చెర్యాల గ్రామ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఆ స్థలానికి పక్కనే ఉన్న భూమిని టీజీఐఐసీ పేరుతో తీసుకునేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

దౌల్తాబాద్ జిల్లా పరిషత్ లో రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

క్రీడలతోనే మానసిక ఉల్లాసం
క్రీడాపోటిల్లో గెలుపోటములు సహజమ్
ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

హత్నూర 14నవంబర్ (ప్రజాజ్యోతి):
మండల్ పరిధిలో దౌల్తాబాద్ లో శెనివారం నాడు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈక్రీడా పోటీలను ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ క్రీడలవల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.కాగా క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుకు నాందిగా బావించి గెలిచే వరకు పోరాడాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరుచ్చాలన్నారు.ఈపోటీల్లో ఉమ్మడి పది జిల్లాలకు చెందిన బాలికలు,బాలురు అండర్ 14విభాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ లేబర్ వెల్ఫెర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎం ఈ వో వెంకట నర్సింలు,దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత నర్సింలు జిల్లా నాయకులు వీరేశం గౌడ్ గుండ్లమాచున్నూర్ సర్పంచ్ శ్రీహరి,హత్నూర సర్పంచ్ ఎల్లయ్య మాజీ జెడ్పిటిసి ఆశయ దౌల్తాబాద్ ఉపసర్పంచ్ శేఖర్ గౌడ్,హత్నూర మండల్ మాజీ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు ఎల్చాల మధు,హత్నూర మండల్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ దౌల్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఎండి ఇబ్రహీం హత్నూర మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరేందర్,మాజీ ఎంపిటిసి ఆగమయ్య మాజీ సర్పంచ్ శ్రీకాంత్ దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యులు ఎండి గౌస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లోర్ ఎన్‌హెచ్‌సీ సెంటర్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కల్హేర్, నవంబర్ 14, ప్రజాజ్యోతి:
కల్హేర్ మండల కేంద్రంలోని ఎన్‌హెచ్‌సీ (ఎన్. హేజ్. సి) సెంటర్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత వికాసం, భవిష్యత్తు అభివృద్ధిపై చిన్నారులకు అవగాహన కల్పించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని విద్యా, సామాజిక రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా వేడుకలను నిర్వహించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి.



ఘనంగా భారతదేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలు

నవంబర్ 14 మెదక్ జిల్లాబ్యూరో, ప్రజాజ్యోతి :
శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు భారతదేశ తొలి ప్రధాన మంత్రి స్వర్గీయ. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వతంత్ర సమర పోరాటంలో అలుపెరుగని పోరాట యోధుడిగా, స్వాతంత్ర అనంతరం దేశానికి



తొలిప్రధానమంత్రిగా దేశానికి దశ దిశా నిర్దేశం చేస్తూ ప్రపంచ దేశాల్లో మంచి పరిపాలికుడిగా పేరుగాంచిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి యొక్క జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలు అంటే అమితమైన ప్రేమ నేటి ఈ చిన్నారులే ఈ దేశానికి కాబోయే దిక్సూచి లని ఆయన ఆలోచన విధానం అందుకే చాచా నెహ్రూగా ఈనాటి గూడ ఈ దేశ ప్రజల గుండెల్లో ఉండిపోయిన చాచా నెహ్రూ. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గు ల. గంగాధర్ , కో ఆప్షన్ సభ్యులు ఎండి తహరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ పంతులుగారు, గాడి రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ , మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్, దేవి సింగ్ నాయక్ , ముజామిల్, మహమ్మద్ మైసన్ , మహమ్మద్ అన్వర్ ఫ్రూట్స్ , జాయ్ మురే , మహేశ్వరి, బుడ్డ రాజు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలతో నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ సమావేశం..

కొల్చారం, నవంబర్ 14(ప్రజాజ్యోతి):
భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 137 వ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ ఆధ్వర్యంలో చిన్నారులతో సమావేశం నిర్వహించారు.



గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోని చదువుకోవాలని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రభుత్వం చేపట్టిన భోజన కార్యక్రమాలను నేను ప్రకారంగా పిల్లలకు అందించాలని సూచించారు. అంగన్వాడీలలో ప్రతిరోజు పప్పు, గ్రుడ్డు పిల్లలకు భోజనాలు పెడుతున్నారని, పిల్లలకు వేడి చేస్తుందని ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు మహిళలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ అలా జరగకుండా చూస్తామని అంగన్వాడి టీచర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశ వర్కర్ నాయిని నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, వార్డు సభ్యులు చిత్తారి సంతోష భాస్కర్, సింధు అనసూయ, గొల్ల మధులత కుమారస్వామి, మండల నాయకులు నాయిని రాయన్న, దాసు రాములు, కొప్పుల యేసు రాజు, మల్టీపర్పస్ వర్కర్స్ ప్రభుదాస్, శ్రీహరి తదితరులు పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

పాల్గొన్న మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

కౌడిపల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ వాలీబాల్, ఫుట్ బాల్ ,కిట్స్ ను, మరియు



బహుమతులను అందజేస్తూ వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ"నేటి బాలలే రేపటి భారత దేశ నిర్మాతలు"అని వారికి నాణ్యమైన విద్య, మంచి సంస్కారం, క్రమశిక్షణ, ప్రేమ, ప్రోత్సాహం మరియు సురక్షితమైన బాల్యం అందించడమే మనం పిల్లలకు అందించే గొప్ప బహుమతి అని అన్నారు. పిల్లలలో దాగివున్న సృజనాత్మకత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలి అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరం కూడా బాలల హక్కులను గౌరవిద్దామని, బాల్యాన్ని కాపాడుకుని భవిష్య భారతాన్ని నిర్మిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఎంపీ ఓ రామారావు, వార్డు సభ్యులు లక్ష్మీ శరత్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్,దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్, అనిల్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

"పిల్లల ప్రజావాణి"మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బాలల హక్కుల పరి రక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 14
మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలో పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నవంబర్ 16, 2026న సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించను



న్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా, ముఖ్యంగా నిరుపేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులు మరియు అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయ జిల్లా ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రత్యేకంగా ★"పిల్లల ప్రజావాణి డెస్క్"★ ఏర్పాటు చేసి, పిల్లల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొని పిల్లలకు సంబంధించిన సమస్యలపై తక్షణ స్పందన తెలియజేయనున్నామన్నారు బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, అభివృద్ధి, బాలలపై హింస, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపట్టనున్నారు.
పిల్లల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, తీసుకున్న చర్యలు, పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఫిర్యాదులు స్వీకరించే సమయంలో పిల్లల గోప్యత, భద్రత మరియు గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ★పిల్లల గొంతుకను వినడం, వారి హక్కులను గౌరవించడం, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జిల్లా యంత్రాంగం బాధ్యత.★ ఈ కార్యక్రమంలో పిల్లలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలనుతెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చెప్పారు.బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాలలందరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు హక్కులతో కూడిన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.

మెదక్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి

లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం
బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు కంఠారెడ్డితిరుపతిరెడ్డి

నవంబర్ 14 మెదక్ జిల్లాబ్యూరో, ప్రజాజ్యోతి :
ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మెదక్ జిల్లాను వెంటనే కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించి మిగతా మండలాలను విస్మరించడం సరికాదన్నారు. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా కరువు ప్రాంతాలను గుర్తించకుండా క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మంజీరా పరివాహక ప్రాంతంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని, చివరి దశలో ఉన్న పంటలు సైతం నీరులేక నాశనమయ్యాయని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. కౌలు రైతులను కూడా పరిహారం పరిధిలోకి తీసుకురావాలని, పూర్తిగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొక్కజొన్న, జొన్న విత్తనాలను సబ్సిడీపై అందించాలని, కోతులు, అడవి పందుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తిరుపతిరెడ్డి కోరారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, లారీల కొరత లేకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర కల్పించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో జిల్లాలోని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు.



బాలల హక్కులు, అభివృద్ధిపై ప్రత్యేక బాలల గ్రామసభ

కొమురవెల్లి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక బాలల గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొల్లపల్లి





పద్మ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక బాలల గ్రామసభలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. బాలల సమస్యలు, వారి అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, హక్కులకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేశం, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల (ఎస్ ఏచ్ జి) లీడర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాక్షస గుంపును రామదండులా ఎదుర్కుంటం

రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ కవిత చదివింది
నోటా కు వచ్చే ఓట్లు కూడా కవితకు రావు

చిన్నకోడూరు నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
ప్రజా నాయకుడు హరీష్ రావు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న రాక్షస గుంపును రామదండులా ఎదుర్కొంటామని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాస్ స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి,కల్వకుంట్ల కవిత ఒకే తాను ముక్కలని అందుకే రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ కవిత చదివిందని విమర్శించారు.శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట అంటేనే అభివృద్ధి అని సిద్దిపేట అభివృద్ధి హరీష్ రావు తోనే సాధ్యమైందని దేశమంతా తెలుసన్నారు.
హరీష్ రావు అంటేనే కెసిఆర్ అని, రామునికి ఆంజనేయుడిలా కేసీఆర్ కి హరీష్ రావు నమ్మినబంటు అన్నారు. అవినీతి ఆరోపణలతో కూరుకుపోయిన కవిత హరీష్ రావు పైఆరోపణలు చేస్తూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. భూములు,కాలేశ్వరంప్రాజెక్టు,బొగ్గు దందా అంటూ మాట్లాడిన కవిత మాటలు పచ్చి అబద్దాలని ఆ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని సూచిస్తూ ఈనెల 19న సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటకు వస్తున్న తరుణంలో దానికి ముందుగా కవిత రిహార్సల్ చేసిందన్నారు. రేవంత్ రెడ్డికి ఊతమిచ్చేలా కవిత మాటలు ఉన్నాయని కవిత తీరుతోనే గత ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బద్నామై ఎన్నికల్లో నష్టపోయిందన్నారు.టీఆర్ఎస్ పార్టీకి సిద్దిపేటలో నోటాకు వచ్చే ఓట్లు కూడా రావన్నారు.తప్పుడు ఆరోపణలు ఎవరెన్ని చేసిన హరీష్ రావుకు ఆవగింజంతైన ఫరక్ పడదన్నారు. సమావేశంలో సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య,జిల్లా మాజీ రైతుబంధు డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, సర్పంచ్ ఉమేష్ చంద్ర,నాయకులు రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, రేగుల దేవయ్య, కనకయ్య, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, భానుచందర్, మన్నే ఆనంద్, అనిల్ తదితరులున్నారు.



ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

సిద్దిపేట, నవంబర్ 14 ,(ప్రజాజ్యోతి): భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శనివారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనం



తరం ఆయన మాట్లాడుతూ బాలల సంక్షేమం, విద్యాభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఉన్నత భవిష్యత్తుకు నాణ్యమైన విద్య ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత

ఎన్సాన్ పల్లి లో బాలల దినోత్సవం

సిద్దిపేట అర్బన్, నవంబర్14(ప్రజాజ్యోతి):
బాలల హక్కుల పరిరక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత అని ఎన్సాన్ పల్లి సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్ అన్నారు. శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ పంచాయతీ వద్ద బాలల గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని బాలబాలికలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్య,



పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు, ఆటస్థలాలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాలల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సిద్దిపేట నుండే ఇందిరమ్మ జీవిత బీమా ప్రారంభం

19 న సీఎం సభను విజయవంతం చేయండి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):-
రాష్ట్రవ్యాప్త ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న సిద్దిపేటలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య అర్బన్ మండల



అధ్యక్షులు బిక్షపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు లక్షి , సీనియర్ నాయకులు మార్క సతీష్ కట్కూరి సత్యనారాయణ లు అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పథకాన్ని సిద్దిపేట సభ నుండే ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు రెండవ విడత చీరల పంపిణీలో భాగంగా చిలకపచ్చ చీర పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ చేపట్టిన పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని ఆ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ వైపు వస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సిద్దిపేటకు తొలిసారి వస్తున్నారని ఇట్టి సభను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. అర్బన్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను పర్యటించి జన సమీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు మహాసభకు హాజరు కావడానికి పెద్ద మొత్తంలో ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఉంటే రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అటువంటి ముఖ్యమంత్రిని కాపాడుకోవాలని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నరేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో పైపులైన్ లీకేజీకి మరమ్మతులు.. నీటి సరఫరా పునరుద్ధరణ

పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైన్ లీకేజీ కావడంతో కాలనీలో నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ



విషయాన్ని తెలుసుకున్న 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహకారంతో లీకేజీ అయిన పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. దీంతో కాలనీలో నీటి సరఫరా తిరిగి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు సమస్యను వెంటనే పరిష్కరించి నందుకు కౌన్సిలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సమస్యను పరిష్కరించడంలో సహకరించిన మున్సిపల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

మెథడిస్ట్ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు

భక్తుల భద్రతకు పెద్దపీట.. సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా
వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

ధారూర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): మండలంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రత దృష్ట్యా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు



అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జాతర ప్రాంగణాన్ని శనివారం సందర్శించిన ఎస్పీ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్‌ను అందుబాటులో ఉంచామని, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలని సూచించారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, ధారూర్ ఇన్‌స్పెక్టర్ రఘురాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, భరోసా ఇన్‌స్పెక్టర్ ప్రమీలతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు రాయితీపై టికెట్ల జారి

వెల్లడించిన డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్

తాండూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి :– తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా కొనసాగుతున్న తాండూరు ఆర్టీసీ డీపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంత్లీ సీజన్ టికెట్ లను ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రాయితీలు కల్పిస్తు జారి చేయనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో దూర పరిమితి లేకుండా (నెల రోజుల) పాటు చెల్లుబాటు అయ్యేవిదంగా ప్రత్యేక పాసులు జారీ చేయడంతో పాటు టోల్ ఛార్జీలపై రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, ఈ–డీలక్స్ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం, ఎంపిక చేసిన నగరాల్లో ఆదివారం ఉచిత ప్రయాణం పంటి రాయితీల ప్రకటించారు. అలాగే రూ.20తో కాంబి టికెట్ సదుపాయం కూడ అందుబాటులో ఉందన్నారు. నెలంతరంగా పాసులు పొందిన ప్రయాణికులు సూపర్ లగ్జరీ, ఆపై కేటగిరీ బస్సుల్లో 10 శాతం రాయితీ పొందవచ్చు అన్నారు. అంతే కాకుండా రెండు నెలల పాస్‌పై 5 రోజులు, మూడు నెలల పాస్‌పై 10 రోజుల అదనపు వ్యాలిడిటీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు టోల్ ఛార్జీల్లో ప్రత్యేక రాయితీ ఉందని పేర్కొన్నారు.ఇందులో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు తెలంగాణ రాష్ట్ర రావణా సంస్థ తాండూర్ డిపోలో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

హల్లాకోడు–నవాంధ్రి రహదారికి మహర్దశ

రూ. ఒక కోటి ఒక లక్ష యాభై వేలు
బీటీ రోడ్డు పనులు ప్రారంభం
మండలంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు
బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సొసైటీ చైర్మన్ సర్పంచ్
ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, సర్పంచ్ శ్రీకాంత్

బషీరాబాద్, నవంబర్ 14 ప్రజా జ్యోతి:
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని హల్లాకోడు బ్రిడ్జి నుంచి నవాంధ్రి గ్రామం వరకు రూ.1 కోటి 1 లక్ష 50 వేల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. నవాంధ్రి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, నవాంధ్రి సర్పంచ్ శ్రీకాంత్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, గ్రామ గ్రామస్తులు కలిసి టెంకాయ కొట్టి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నవాంధ్రి నుంచి హల్లాకోడు మీదుగా కర్ణాటక సరిహద్దుకు వెళ్లే రహదారి ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు నిర్మించి వదిలేయడంతో గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణించే ప్రజలు తీవ్ర





అధ్వానంగా ఉండేదన్నారు. గతంలో మెటల్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని హర్షం వ్యక్తం చేశారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలంలో సుమారు రూ.400 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. రుద్రారం–మైల్వార్, బషీరాబాద్–కరన్‌కోట్, మైల్వార్–లక్ష్మీనారా యణపూర్ మంతటి తాండూర్ తదితర రహదారుల పనులు కూడా వేగంగా సాగుతు న్నాయని వివరించారు.మండలంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ నిధులు మంజూరు చేయించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, సర్పంచ్ శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ సర్పంచ్ శ్రీకాంత్, అజయ్ ప్రసాద్, ఆర్‌అండ్‌బిఏఈ సతీష్, రవీందర్ రెడ్డి,జీవన్గి మునీందర్ రెడ్డి, హల్లకోడు మాణిక్ రెడ్డి,ఆర్ఎంపి డాక్టర్ నరసింహులు,మాసాన్ పల్లి శ్రీనివాస్,రియాజ్,సతీష్, మైముద్ రాఘవేందర్,సత్తార్, రమేష్ దాదా, కిష్టప్ప, శామప్ప, రోడ్డు సుప్రవైజర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేజీబీవీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

మంచిగా చదువుకొని భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదగాలి
సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్

బషీరాబాద్, నవంబర్ 14 ప్రజా జ్యోతి:
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నవాంధ్రి సొసైటీ





చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ హాజరై విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ చిల్డ్రెన్స్ డే అంటే పిల్లల దినోత్సవం భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న చిల్డ్రన్స్ డే జరుపుకుంటామని అన్నారు భారతదేశం మొదటి ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ గారి పుట్టినరోజు నవంబర్ 14 ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం పిల్లలు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచేవారు అందుకే ఆయన జ్ఞాపకార్థం ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకుంటాం అని అన్నారు విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ ను కేజీబీవీ ప్రిన్సిపాల్ టీచర్స్ బృందం కలిసి ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

చీకటిమామిడిలో ఆర్ఎస్ హాస్పిటల్ ప్రారంభం
ఆసుపత్రిని ప్రారంభించిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి

నాగారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడం అభినందనీయమని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి అన్నారు. యాదాద్రి



భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ హాస్పిటల్‌ను శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి దండమూడి మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని, వైద్య సేవలు పట్టణాలకే పరిమితం కాకుండా పల్లె ప్రజలకు సైతం అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణ ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించవచ్చని తెలిపారు. ప్రజలు వ్యాధులు తీవ్రమయ్యే వరకు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ కుమారి మాట్లాడుతూ, చీకటి మామిడి పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యుల సంప్రదింపులు, మందుల విభాగం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఈసీజీ తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవాభావంతో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిమామిడితో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఈ ఆసుపత్రి ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.

పోలీసుల అర్ధరాత్రి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

గుండె గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
భారత్ సమ్మిట్ పేరుతో తెలంగాణకు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న నేపథ్యంలో నిర్వహించిన నిరసన



కార్యక్రమంలో బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.14–11–2026న ఉదయం 10:30 గంటలకు హైటెక్స్ సిటీ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజే వైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం అదే రోజు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో కూడా నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం బాధాకరం. పోలీసులు చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్నారా? లేక కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి .ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ,నిరసన తెలిపే హక్కును కాపాడాలని పోలీసు అధికారులను కోరుతున్నాం. ప్రజాస్వామ్య హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా జనరల్ సెక్రెటరీగా వీరబోయిన రజిత

నియామక పత్రాన్ని అందజేసిన అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ

ఉప్పల్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):
శుక్రవారం గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మహిళా కాంగ్రెస్ లో వివిధ పదవులు పొందిన నాయకురాళ్లకు అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథి గా విచ్చేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వీరబోయిన రజిత కు జనరల్ సెక్రెటరీ నియామక పత్రం (ఆర్డర్ కాపీ) అందజేసి





అభినందించడం, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కమలాక్షి తదితర మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు పార్టీ బలోపేతం, మహిళా సాధికారత, ప్రజాసేవ అంశాలపై దిశానిర్దేశం చేశారు.

అంబరాన్నంటిన తారే జమీన్ పర్ సంబరం

రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా వేడుక
మూడు వేల మంది దివ్యాంగ చిన్నారుల సందడి

శేరిలింగంపల్లి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):
ప్రతిభ, సృజనాత్మకత, ఆనందం, కలుపుగోలుతనానికి ప్రతీకగా రౌండ్ టేబుల్ ఇండియా – ఏరియా 9 తారే జమీన్ పర్ వేడుకను నిర్వహించింది. నగరంలో జరిగిన అతిపెద్ద,అత్యంత హృదయపూర్వక పెయింటింగ్ పోటీల వేడుకలలో ఒకటైన ఈ కార్యక్రమానికి మూడు వేల మందికి పైగా ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) చిన్నారులు ఒకే వేదికపైకి వచ్చారు. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజేబిలిటీస్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమం



ఆ ప్రాంగణాన్ని రంగులు, నవ్వులు, సంగీతం, ఆనందంతో కూడిన ఒక అద్భుతమైన కాన్వాస్‌గా మార్చింది. చిన్నారులు తమ ఊహాశక్తిని వ్యక్తపర చడానికి, ప్రతిభను ప్రదర్శించడానికి, తమ ప్రత్యేకతను చాటుకోవడానికి ఈ వేడుక ఒక చక్కటి వేదికను అందించింది. ఈ వేడుకకు తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు విచ్చేశారు. నటుడు సాయి దుర్గ తేజ్, నటి ఈషా రెబ్బా, ప్రముఖ చలనచిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ, నటి అషు రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ ఇండియా – ఏరియా 9 చైర్మన్ అనిరుధ్ సోంపల్లి మాట్లాడుతూ తారే జమీన్ పర్ అనేది కేవలం ఒక పెయింటింగ్ పోటీ మాత్రమే కాదన్నారు.ఇది ప్రతి చిన్నారి ఊహాశక్తి, ప్రత్యేకత, అపరిమిత సామర్థ్యాలను జరుపుకునే ఒక వేడుక అన్నారు. ప్రతిభకు ఎలాంటి హద్దులు లేవని,ప్రతి చిన్నారి ప్రకాశించడానికి ఒక అవకాశానికి అర్హుడని గుర్తు చేయడానికి ఈరోజు మూడు వేల మందికి పైగా చిన్నారులు ఒక చోట చేరారన్నారు.ఈ కార్యక్రమం భారీ స్థాయి కంటే, వేలాది చిరునవ్వులే మా అతిపెద్ద విజయం అన్నారు. సంతోషం, గౌరవం, ఆత్మీయతతో కూడిన క్షణాలను సృష్టించడంలోనే నిజమైన సేవ ఉందని రౌండ్ టేబుల్ ఇండియా – ఏరియా 9లో విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ చిన్నారులే తారే జమీన్ పర్ అసలైన తారలని, ఈ రోజు పూర్తిగా వారికే సొంతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ సర్కిల్ ఇండియా సభ్యుల భాగస్వామ్యం, సహకారం ఎనలేనిదన్నారు. ప్రతి చిన్నారికి ఆహ్లాదకరమైన, మరపురాని అనుభూతిని అందించడానికి లేడీస్ సర్కిల్ ఇండియా సభ్యులు రౌండ్ టేబుల్ ఇండియాతో చేతులు కలిపార న్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధికారులు.

జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు జడ్జి.

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ పర్యటించారు. ఉదయం ఎర్రవల్లి మండలం పదో బెటాలియన్ అతిథి గృహం వద్ద న్యాయమూర్తికి జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి, ఇతర అధికారులు మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అతిథి గృహం వద్ద కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి గద్వాల మండలం, పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న జిల్లా కోర్టు సముదాయాల నూతన భవన నిర్మాణాల స్థలమును పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తికి భవన నిర్మాణం పనుల గురించి అధికారులు వివరించారు.






ఈ పర్యటనలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ నిష్కా పాత్రుడు, ఆర్డీవో శ్రీనివాసరావు డిఎస్పి మొగిలయ్య, బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ ఆదినారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఏబీ స్విచ్ లో మంటలు.... గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదం!అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం!

సంవత్సరాలు గడిచిన రైతుల సమస్యలు తీర్చరా?

అన్న దాత లకు అడుగడుగునా కరెంటు కష్టాలే!!!


మహమ్మదాబాద్ నవంబర్ (ప్రజా జ్యోతి)
మహమ్మదాబాద్ మండలం లోని పలు గ్రామాల్లో ఏబీ స్విచ్ వద్ద ఆన్ –ఆఫ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శుక్రవారం నాడు మండల పరిధి లోని నంచర్ల గ్రామం లో చౌదర్పల్లి రోడ్డు సమీపంలో ఉన్న విద్యుత్ ఏ బి స్విచ్




వద్ద ఆన్ –ఆఫ్ సమస్య కారణం గా మంటలు చెలరేగడం తో గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. దగ్గర్లోనే 100 కే వి ట్రాన్స్ ఫార్మర్ ఉండటం తో చుట్టు పక్క ల ప్రజలు భయఆందోళనలకు గురయ్యారు. ఈ సమస్య కారణం గా చుట్టుపక్కల ఇళ్ల లోని టీవీ లు, ఫ్రిడ్జ్ లు, ఫ్యాన్ లు, లైట్లకు స్పార్కింగ్ వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతం లో ఇదే తరహా సమస్య లు తలెత్తి ఇళ్ల ల్లో ఉన్న టివి లు ఫ్యాన్ లు కాలిపోయినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం జరిగిన సంఘటన పై సదరు అధికారికి లైన్ మెన్ కు పంపించాలని కోరగా తనకు సంబంధం లేదని మీరే లైన్ మెన్ కు ఫోన్ చెయ్యాలని నిర్లక్ష్యం గా సమాధానం చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రైతుల కు అండగా నిలవాల్సిన విద్యుత్ సిబ్బంది ఇలా నిర్లక్ష్యం గా వ్యవహరించడం, ఒకరి మీద ఒకరు బుకాయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు?
ఈ విషయాన్ని ఏ ఈ కి ఫోన్ లో చెప్పడం తో లైన్ మెన్ ను పంపిస్తానని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రమాదం జరగకుండా మరమ్మత్తు చేసినట్లు సమాచారం.విద్యుత్ సిబ్బంది చేయాల్సిన పని గ్రామ పంచాయతి సిబ్బంది చేయడం ఏంటని సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇలాంటి సమస్యలు గతం లో పలు గ్రామాల్లో జరుగుతున్నా విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. దీనికి కారకులు ఉద్యుత్ సిబ్బంది కాదా? రైతులకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకుంటారా? ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా? అని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మండలం లోని అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అయిజ మండలం, ఉండవెల్లి మండలం, రాజోలి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మొత్తం 228 మంది లబ్ధిదారులకు ₹ 2,28,26,448/- (రూ. 2 కోట్ల 28 లక్షల 26వేల 448 రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





జాగ్రత్తలు పాటిస్తే మాధమేహం అదుపులో ఉంటుంది

-లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ
-చిన్న పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి
-డాక్టర్.రమేష్ చంద్ర

నాగర్ కర్నూల్ : నవంబర్ 14 (ప్రజా జ్యోతి) ప్రపంచ మధుమేహ దినోత్సవం మరియు బాలల దినోత్సవం శనివారం లయన్స్ క్లబ్ మరియు జిల్లా ఆరోగ్యశాఖ ఎన్.సి.డి టీం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో ఉచిత డయభేటీస్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.మధుమేహం ఒకసారి వస్తే జీవితాంతం ఉంటుందని,ముందే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే దానిని పూర్తిగా అదుపులో ఉంచుకోవచ్చున్నారు.తరచుగా దాహం వేయడం,మూత్రం ఎక్కువగా రావడం,అకారణంగా బరువు తగ్గడం,ఎప్పుడూ అలసటగా,నీరసంగా ఉండడం,గాయాలు త్వరగా మానకపోవడం,కళ్ళు మసకగా కనిపించడం డయాభేటీస్ లక్షణాలని,శరీరంలో ఇటువంటి మార్పులు వస్తే వెంటనే షుగర్ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.సుమారు 80 మందికి ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనరసింహ గౌడ్,హెల్త్ అసిస్టెంట్ మల్లేష్ తో కలసి పరీక్షలు నిర్వహించారు.అనంతరం కరాటే శిక్షణకు వచ్చిన చిన్నారులతో బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన డాక్టర్. రమేష్ చంద్ర మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండే చక్కని వ్యాయామం,జంక్ ఫుడ్ కి దూరంగా ఉండడం,టీవి కి,మొబైల్ ఫోన్ల కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండడం తో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన్ విధానం అంటే తీపి పధార్థాలు తక్కువగా తినడం,కూల్ డ్రింక్స్ కి దూరంగా ఉండడం,కూరగాయలు,ఆకుకూరలు ఎక్కువ తినడం మద్యం,
ధూమపానం మానేసి ఒత్తి డి తగ్గించుకొని తగినంత నిద్ర పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి,తెప్ప శ్రీను,మాజీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ గౌడ్,దొడ్ల ఈశ్వర్ రెడ్డి,రాంచంద్రా రెడ్డి,రామ కృష్ణా రెడ్డి,రాగి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం.

నవంబర్ 19న మండల కేంద్రంలో ఘనంగా విగ్రహావిష్కరణ

కరపత్రాలు విడుదల చేసిన మాజీ కల్వకుర్తి దళ కమాండర్ ఎతం కృష్ణయ్య యాదవ్

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:
మండల కేంద్రంలో నవంబర్ 19న



నిర్వహించనున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ కల్వకుర్తి దళ కమాండర్ ఎతం కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ గద్దర్ అన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గద్దర్ అన్న తన ఆటపాటలతో, విప్లవ గీతాలతో ప్రజల్లో చైతన్యం నింపారని, పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల సమస్యలను తన పాటల ద్వారా సమాజానికి తెలియజేశారని కొనియాడారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ ప్రజల పక్షాన నిలిచిన మహనీయుడు గద్దర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. నవంబర్ 19న జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గద్దర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై మృత్యుపాశం

- అతివేగం అజాగ్రత్త నిబంధనల ఉల్లంఘన

అమాయకుల ప్రాణాలకు ముప్పు

- ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే కీలకం
- ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే కీలకం..

బాధితులకు ప్రాణదాతగా 108 అత్యవసర సేవలు

- ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరగాలి
- ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్

కల్వకుర్తి నవంబర్ 14 (కల్వకుర్తి):
రోడ్డుపై చేసే చిన్నపాటి నిర్లక్ష్యం.. ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపుతోంది. అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటూ విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు, ఎన్నో ఆశలు, కలలు ఛిద్రమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల



నివారణకు ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని EMRI GHS 108 అత్యవసర వైద్య సేవలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీన్ హెల్త్ 108 సేవలు సంతోషాన్ని ఇస్తుందని ఎట్టి పరిస్థితులో ప్రతి ఒక్కరు ఈ సర్వీస్ సేవలను వినియోగం చేసుకోవాలన్నారు.
ఒక్క ప్రమాదం కుటుంబమంతా కుదేలు!
రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడితే అతని ఆరోగ్యం, జీవనోపాధి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుంది. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత.
ప్రమాదాలకు ప్రధాన కారణాలివే!
నిపుణుల అభిప్రాయం ప్రకారం రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనే కారణమవుతున్నాయి.
అతివేగంగా వాహనాలు నడపడం.
మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం
డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం.
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం.
కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం.
రాంగ్ రూట్‌లో ప్రయాణించడం.
ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేయడం.
రహదారులపై హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం.
ఈ కారణాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు.
ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే ప్రాణరక్షణకు కీలకం!
రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి అందించే అత్యవసర వైద్య సహాయం ఎంతో కీలకం. ప్రమాదం జరిగిన తర్వాత తొలి నిమిషాల్లో బాధితుడికి సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో EMRI GHS 108 అత్యవసర అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.
ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
108కు కాల్ చేయండి: ప్రమాద స్థలం, బాధితుల సంఖ్య, గాయాల తీవ్రతను స్పష్టంగా తెలియజేయాలి.
బాధితుడిని అనవసరంగా కదిలించవద్దు: తల, మెడ, వెన్నెముకకు గాయాలైన అనుమానం ఉంటే మరింత జాగ్రత్త అవసరం.
రక్తస్రావాన్ని నియంత్రించండి: శుభ్రమైన గుడ్డ లేదా గాజ్‌తో గాయంపై నేరుగా ఒత్తిడి కల్పించాలి.



శ్వాస, స్పృహను గమనించండి: అంబులెన్స్ సిబ్బంది వచ్చే వరకు బాధితుడి పరిస్థితిని పరిశీలించాలి.
అంబులెన్స్‌కు దారి ఇవ్వండి: అత్యవసర వాహనం సంఘటనా స్థలానికి త్వరగా చేరుకునేలా సహకరించాలి.
వైద్య సిబ్బందికి సహకరించండి: సంఘటనా స్థలంలో గుమిగూడకుండా అత్యవసర సేవలకు ఆటంకం కలిగించకూడదు.
గుడ్ సమారిటన్ చట్టం.. సహాయం చేసేవారికి అండ!
రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు ముందుకొచ్చే వారికి భారత ప్రభుత్వం గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ద్వారా చట్టపరమైన రక్షణ కల్పించింది. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారిని అనవసరంగా వేధించకూడదు. పోలీసు విచారణ పేరుతో సహాయం చేసిన వారిని ఇబ్బందులకు గురిచేయకుండా చట్టపరమైన రక్షణలు ఉన్నాయి. కాబట్టి ప్రమాద బాధితులకు సాయం చేసేందుకు ఎవరూ వెనుకడుగు వేయకూడదు.
EMRI GHS 108 విజ్ఞప్తి
రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించుకోవాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలి.
గుర్తుంచుకోండి.. మీ ప్రాణం మీ కుటుంబానికి అమూల్యం!
హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం.
సీట్‌బెల్ట్ మీ కుటుంబానికి భరోసా.
అతివేగం మీ జీవితానికి ప్రమాదం.
ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేయడం ప్రాణదానం.
అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయండి.
మీ నిర్లక్ష్యం మీ కుటుంబానికి శాపం కావొద్దు.. మీ అప్రమత్తత మరో కుటుంబానికి ప్రాణదానం కావాలి!
ప్రతి ప్రాణం అమూల్యం.. సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం!

పేద విద్యార్థిని వైద్య విద్యకు గోలి శ్రీనివాస్ రెడ్డి భరోసా

ఎంబీబీఎస్ విద్యార్థిని సౌమ్యకు రూ.25 వేల ఆర్థిక సాయం

కల్వకుర్తి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):
తర్నికల్ గ్రామానికి చెందిన వాటం శ్రీశైలం కుమార్తె సౌమ్య మంచి మార్కులతో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమెకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. స్టడీ మెటీరియల్ కొనుగోలుకు ఈ మొత్తాన్ని అందించడంతో పాటు, రానున్న నాలుగేళ్ల పాటు చదువుకు అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింగం విజయ్ గౌడ్ మాట్లాడుతూ ఉన్నత చదువులకు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సురేష్ గౌడ్, రుక్నోద్దీన్, వీరాస్వామి, భాను చందర్, మాణిక్యం, పరమేష్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.



మా భూములు ముంచొద్దు.. మా నీళ్లు దోచుకోవద్దు!

- డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు రైతాంగానికి అన్యాయం చేయొద్దు
- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నల్లగొండ రైతులకు నీరందించాలి
- ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):
డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు రైతుల భూములను ముంచొద్దని, వారి సాగు, తాగునీటి హక్కులను హరించొద్దని ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలమూరు రైతాంగానికి న్యాయం జరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమావేశానికి రాజేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ రాఘవాచారి, ముంపు గ్రామాల జేఏసీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు ప్రాంతానికి సమీపంలో కృష్ణానది



సుమారు 300 కిలోమీటర్లు ప్రవహిస్తున్నప్పటికీ, గత 80 ఏళ్లుగా ఈ ప్రాంత రైతాంగం సాగు, తాగునీటి కోసం అల్లాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నీటి కోసం ఎన్నో కష్టాలు పడుతున్న పాలమూరు రైతుల పొట్టగొట్టేలా డిండి ప్రాజెక్టు చేపట్టడం అన్యాయమన్నారు. తక్షణమే డిండి ప్రాజెక్టును రద్దు చేసి, పాలమూరు రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని కోరారు.
జేఏసీ కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ.. దశాబ్దాలు గడుస్తున్నా, పార్టీలు, ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలమూరు జిల్లాను కరువు, వలసల జిల్లాగా మార్చి నీటి పంపిణీలో తీవ్ర అన్యాయం చేశారని, స్వరాష్ట్రంలోనూ అదే పరిస్థితి కొనసాగడం బాధాకరమన్నారు. నల్లగొండ జిల్లా రాజకీయ నాయకుల ఆధిపత్య ధోరణితో డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు నీటి హక్కులకు గండికొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.
పాలమూరు రైతుల పక్షాన నిలబడేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రాని పరిస్థితుల్లో జేఏసీ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులతో ఎర్రటి ఎండలో ధర్మ సత్యాగ్రహ దీక్ష, రైతుల మహా పాదయాత్ర, రైతాంగ మహాధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని కదిలించగలిగామని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను సైతం రైతుల సమస్యపై ఏకతాటిపైకి తీసుకురావడంలో జేఏసీ విజయం సాధించిందన్నారు.
జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే నల్లగొండ జిల్లా రైతాంగానికి బస్వాపూర్ రిజర్వాయర్, నాగార్జునసాగర్, శ్రీశైలం, గుర్రంపోడు, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించి మునుగోడు, దేవరకొండ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చాలని సూచించారు. ఒక జిల్లా రైతులకు న్యాయం చేసే పేరుతో మరో జిల్లా రైతులకు అన్యాయం చేయడం సరికాదన్నారు. తమ ఉద్యమంలో నీతి, నిజాయితీ, ధర్మం ఉన్నాయని, ప్రభుత్వం తప్పకుండా పాలమూరు రైతాంగానికి న్యాయం చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో ముంపు గ్రామాలైన ఎర్రవెల్లి, ఉల్పర, ఇర్వీన్ గ్రామాలకు చెందిన రైతులు పర్వతాలు గౌడ్, ప్రకాష్, పెద్దయ్య గౌడ్, రాజు, అర్జున్ రెడ్డి, భూపేష్ చారి, అల్లాజీ యాదవ్, ఉల్పర రమేష్, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడి కుమార్తెకు అరుదైన ఘనత..

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)
చిన్ననాటి స్నేహానికి ఆప్యాయతను జోడిస్తూ మిత్రుడి కుమార్తె విద్యారంగంలో సాధించిన విజయాన్ని చూసి గద్వాల మూడవ వార్డు కౌన్సిలర్ నాగులు యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు.తన చిన్ననాటి మిత్రుడు కే.రాముడు కుమార్తె కే.అమూల్య మెడిసిన్‌లో సీటు సాధించి వైద్య విద్యకు ఎంపిక కావడంతో ఆమెను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాగులు యాదవ్ మాట్లాడుతూ అమూల్య సాధించిన విజయం ఆమె కృషి,పట్టుదల,తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు.వైద్య విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని,పేదలు,నిరుపేదలకు అండగా నిలుస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించే ఉత్తమ వైద్యురాలిగా పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చిన్ననాటి మిత్రుడి కుమార్తె ఇంతటి ఘనత సాధించడం తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని కలిగించిందని నాగులు యాదవ్



భాగ్యనగర్ తండా లో ఘనంగా బాలల దినోత్సవం

బాల్య వివాహాలను అరికట్టాలి: ఎంపీడీవో, తహసిల్దార్
అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు
బానోత్ హిరాలాల్

కారేపల్లి,నవంబర్ 14,ప్రజా జ్యోతి:
సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో సర్పంచ్ బానోత్ హిరాలాల్ అధ్యక్షతన సంక్షేమ పథకాల పట్టాల పంపిణీ, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా ఎంపీడీవో బానోత్ పద్మ, తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు .అలాగే బాల్యవివాహాలను అరికట్టడం ద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారమవుతామని తెలిపారు. బాలికలను ప్రతి ఒక్కరిని చదివించాలని వారు పేర్కొన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, పెన్షన్ మంజూరి పత్రాలు, స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ హీరాలాల్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులందరికీ పారదర్శకంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల కాలం లో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో సుమారు 100 కు పైగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ చీరలు,గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్ల బోనస్, ఆసరా పెన్షన్ల పథకాలను అందజేసి లబ్ధిదారులకు మరింత చేరువయ్యామని, మీరు కూడా సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, పంచాయతీ సెక్రటరీ పెండ్ర అనిల్ , జిపిఓ సుమతి,వార్డు సభ్యులు గాంధీ,నాగేష్, కిషన్, మహేష్, అంకి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గూగులోతు హర్షా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోతు భీముడు, భగవాన్ దాస్, రాంబాబు, రాజేష్, రేషన్ డీలర్లు దల్ సింగ్, చంటి, అంగన్వాడి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

కారేపల్లి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన పెన్షన్లు, ఉపాధి హామీ జాబ్ కార్డులను సర్పంచ్ హేమలత బాలాజీ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ



మన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సహాయ సహకారాలతో గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్ల కోసం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ చేరవేయడంలో గ్రామపంచాయతీ ముందుంటుందని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ల ఆశలు నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, ఉపసర్పంచ్ సర్వన్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్,ధోనీ, గ్రామ వార్డు సభ్యులు లావుడియా రమేష్, బానోతు లావణ్య, అజ్మీరా కవిత సంపత్,జబ్బా శివరామ్, చీమల సుజాత, ఈసాం రోజా రాణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీరా సోమ్లా నాయక్, గుగులోత్ కూన, భూక్యా భద్రూ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దారవత్ రాందాస్, మాజీ సర్పంచ్ అలెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు లకవత్ రమేష్, గుగులోత్ లక్ష్మణ్, బానోతు భీముడు, బానోతు గణేష్, అలెం ఏర్రోడు, గూగులోత్ సీతారాం, ధారావత్ మునిరామ్ , మలోత్ భావు సింగ్ రాష్ట్ర ఆదివాసి నాయకులు తాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు సాంప్రదాయ దుస్తుల పోటీలు

కారేపల్లి, నవంబర్ 14,ప్రజా జ్యోతి :
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల సమక్షంలో అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సాంప్రదాయ దుస్తుల పోటీలు నిర్వహించారు.



చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా సంక్షేమ అధికారిఏ.ప్రమీల అభినందనందించారు .ఈ కార్యక్రమంలో సీడీపీఓ కె.ఉమా, సూపర్వైజర్ కృష్ణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు,చిన్నారులు పాల్గొన్నారు.

కొత్తూరు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రజా ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గొర్లమారి రామ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ, బాలల దినోత్సవం వేడుకలను శనివారం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద సహకారం, ప్రోత్సాహంతో గ్రామంలో విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన చర్యలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్స్, షూస్, టై, బెల్టులతో పాటు అవసరమైన విద్యా సామగ్రి, అంతేకాకుండా త్వరలో పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించే ఏర్పాట్లు కూడా చేపట్టనున్నట్లు వివరించారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం, పోషకాహారం, విద్య అందించాలనే లక్ష్యంతో, గౌరవ ఎమ్మెల్యే సహకారం గ్రామపంచాయతీ పాలకవర్గం సమన్వయంతో విద్యారంగ అభివృద్ధికి





సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రజా ప్రభుత్వ విద్యా విధానానికి నిదర్శనం.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించినారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను, వారి నిరంతర కృషిని అభినందించారు. మన కొత్తూరు గ్రామంలోని ప్రతి బిడ్డకు నాణ్యమైన నిరంతరం కృషి చేస్తాం.ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ఆని,మన కొత్తూరు పాఠశాల విద్యారంగంలో ఆదర్శంగా ఉండాలని,ఇదే మనందరి సంకల్పం అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయులు,విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

కోయగూడెం 3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకులను సింగరేణి దక్కాలి

వేలంలో సమర్థవంతంగా పాల్గొనాలి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ జనక్ ప్రసాద్
సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు

సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):
నవంబర్ 17వ తేదీన జరగనున్న బొగ్గు బ్లాకుల వేలంలో కోయగూడెం3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకుల కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తప్పనిసరిగా పాల్గొనాలని,సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేసినట్లు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర రావు తెలిపారు.గతంలో తాడిచెర్ల, మణుగూరు డిప్ బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించిన విధంగానే కోయగూడెం 3శ్రావణ పల్లి బొగ్గు బ్లాకులను కూడా సింగరేణి దక్కించుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోయగూడెం–3 బొగ్గు బ్లాక్‌లో సుమారు 100 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 30 ఏళ్ల కాలపరిమితి ఉంది. అదేవిధంగా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌లో 80 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 20 ఏళ్ల కాలపరిమితి ఉంది.





ఈ రెండు బొగ్గు బ్లాకులు సింగరేణి పరివాహక ప్రాంతంలో ఉండటంతో సంస్థ భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా వాటిని సింగరేణి దక్కించుకోవడం అత్యంత కీలకమని యూనియన్ పేర్కొంది. ఈ బ్లాకులను ఇతర ప్రైవేటు సంస్థలు దక్కించుకుంటే సింగరేణి ప్రయోజనాలతో పాటు భవిష్యత్తు బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం, ఆర్థిక ప్రయోజనాలు, పర్మినెంట్ మరియు బెట్స్‌పింగ్ కార్మికుల ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కితే సంస్థ దీర్ఘకాలిక ఉత్పత్తి సామర్థ్యం పెరగడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రతకు, భవిష్యత్తులో కొత్త ఉపాధి అవకాశాల కల్పనకు మరింత భరోసా లభిస్తుందని తెలిపింది. సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సింగరేణి యాజమాన్యం ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణ రూపొందించి, వేలంలో సమర్థవంతంగా పాల్గొనాలని కోరారు. కోయగూడెం 3 శ్రావణపల్లి బొగ్గు బ్లాకులు సింగరేణి సంస్థకే దక్కేలా అన్ని విధాలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
సింగరేణి సంస్థ ప్రయోజనాలు, పర్మినెంట్ మరియు బెట్స్‌పింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత, భవిష్యత్తు తరాల ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేలాన్ని యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, రెండు బొగ్గు బ్లాకులను సింగరేణి సొంతం చేసుకునేలా కృషి చేయాలని కోరినారు.

వాటర్ ట్యాంక్ దోపిడీకి హద్దే లేదా"..!

2 కోట్ల 28 లక్షల ట్యాంక్ నాణ్యత చచ్చుబడ్డదా...
క్వాలిటి లేదు..! తనిఖీలు లేవు..!! నిర్మాణమంతా ఉట్టి గుల్లే...
అధికారుల కళ్ల ముందే దోపిడీ.. పర్సంటేజీల కోసమే ఈ మౌనమా..?
అసలు ట్యాంక్ కడుతున్నారా.. లేక ప్రజాధనం తినేస్తున్నారా..?

మణుగూరు పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో నిర్మాణంలో ఉన్న నీటి ట్యాంక్ చుట్టూ ఇప్పుడు పెద్ద రచ్చ నడుస్తోంది. ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం కేటాయించిన కోట్లాది రూపాయలు సద్వినియోగం అవుతున్నాయా, లేక చేతులు మారుతున్నాయా అన్న చర్చ జోరుగా సాగుతోంది. ట్యాంక్ కట్టే తీరు చూసిన ప్రతి ఒక్కరూ ముక్కున వేలేసుకుంటున్నారు. వార్తలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా, పట్టించుకునే వారే లేకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. నాణ్యత విషయంలో రాజీ పడుతున్నారని, అధికారుల మౌనం వెనుక ఏదో మతలబు ఉందని జనం గుసగుసలాడుకుంటున్నారు. అసలు ఇది ప్రజల కోసం కడుతున్న ట్యాంకా, లేక కొందరి జేబులు నింపడానికి కడుతున్న కట్టడమా అన్న ప్రశ్న ఇప్పుడు పట్టణం మొత్తం మారు మోగుతోంది. ఈ నేపథ్యంలోనే ట్యాంక్ నిర్మాణంలో జరుగుతున్న లోపాలపై పూర్తి వివరాల్లోకి వెళ్దాం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : –
భగత్ సింగ్ నగర్ లో నిర్మాణం సాగుతున్న (వాటర్ ట్యాంక్)నీటి నిల్వ కేంద్రం వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. నాసిరక నిర్మాణం జరుగుతున్న అధికారులకు మాత్రం చలనం లేకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. తప్పును కనీసం సరిదిద్దుకుందామన్న ఆలోచన కూడా నిర్మాణదారుడికి లేకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నాణ్యతను పట్టించుకునే వారే లేరని, కలపాల్సిన మిశ్రమం కలపకుండా, ఉంచాల్సిన సమయం ఉంచకుండా పనులు చకచకా సాగిపోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంటికి కనిపించే లోపాలను కూడా చూడనట్లు వదిలేస్తున్నారని, ఈ తీరు చూస్తే ఆ కట్టడం ఎన్నాళ్లు నిలుస్తుందోనన్న భయం పట్టుకుందని అక్కడి జనం అంటున్నారు. పనితీరు గురించి అడిగిన వారిని అడ్డదిడ్డంగా మాట్లాడి పంపిస్తున్నారన్న ఆరోపణ ఉంది.

క్వాలిటీ లేదు..! తనిఖీలు లేవు..!!
నిర్మాణమంతా ఉట్టి గుల్లే...:
ఇక మున్సిపాలిటీ తీరుపై మాట్లాడితే ముద్దొస్తుందని స్థానిక ప్రజలంటున్నారు. పట్టణం లోనే జరుగుతున్న ఈ వ్యవహారం గురించి తమకు తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఒక్కసారైనా వచ్చి పరిశీలించిన పాపాన పోలేదని విమర్శిస్తున్నారు. తనిఖీ చేయాల్సిన వారే తనిఖీకి రాకపోతే ఇక నాణ్యత ఎవరు చూస్తారని నిల దీస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన కార్యాలయం చేతులు ముడుచుకు కూర్చోవ డ ంతో నిర్మాణదారుడు రెచ్చిపోతున్నాడని ఆ రోపిస్తున్నారు. ఇదిలా ఉంటే పట్టణంలో మరో మాట గుప్పుమ ంటోంది. నిర్మాణదారుడి నుంచి కొన్ని పచ్చ నోట్లు అందుతుండటం వల్లే అధికారులు నోరు మెదపడం లేదన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పైసలు చేతులు మారితేనే ఫైళ్లు కదులుతాయని, బిల్లులు మంజూరు అవుతాయని కొందరు బహిరంగంగానే చర్చిస్తున్నారు. నిజానిజాలు ఏమిటో తేలాలంటే ఉన్నతాధికారులు రంగంలోకి దిగాల్సిందేనని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణం పూర్తి కాకముందే ఇంత ఆరోపణలు వస్తున్నాయంటే, పూర్తయ్యాక పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని నిర్మాణ పనులు పరిశీలించి, లోపాలు జరిగాయని తేలితే నిర్మాణదారుడిని నల్ల జాబితాలో చేర్చడంతో పాటు బాధ్యులైన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.



బుడుగులలో రక్తపాతం..! ఐదుగురు వ్యక్తులు జైల్ కి..!

హత్య కేసులో పోలీసుల పంజా...
గొడ్డలి, కత్తులతో దాడి.. మణుగూరు పోలీస్ కి చిక్కిన నిందితులు...
24 గంటల్లోనే చిక్కిన హంతకులు.. ఆయుధాలు స్వాధీనం...
బుడుగుల హత్య కేసులో కీలక పురోగతి.. ఐదుగురిని కోర్టుకు తరలింపు..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు, నవంబర్ 14, ప్రజాజ్యోతి:
మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. క్రైమ్ నంబర్ 420/2026, సెక్షన్లు 130(2), 238, 61(2) BNS కింద నమోదైన ఈ కేసులో బుడుగుల గ్రామానికి చెందిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో ఈ నిందితులే



నేరానికి పాల్పడినట్లు తేలడంతో పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులలో ఏ1గా మాడవి కమలేష్, ఏ2 ఎట్టి గంగరాజు, ఏ3 మాడవి దేవయ్య, ఏ4 శేఖరం కోసయ్య, ఏ5 మడివి దేవేందర్ వీరంతా మణుగూరు మండలం బుడుగుల గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన గొడ్డలి, పార, టార్చ్ లైట్, రెండు కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఐదుగురు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు.

వైభవంగా శ్రీ బాలాజీ కల్యాణం

అన్నప్రసాదం అందించిన పుల్లయ్య–సత్యవతి దంపతులు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):
అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కొలువైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారి కల్యాణ మహోత్సవం





వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుకను భక్తిప్రపత్తులతో జరిపించారు. ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ వాస్తవ్యులు ఆంగోత్ పుల్లయ్య–సత్యవతి దంపతులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసి అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదం అందేలా సిబ్బంది సహకరించారు.

దివంగత మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఉప సర్పంచుల ఫోరం నాయకులు

రఘునాథపల్లి(ప్రజాజ్యోతి): యువతకు ఆదర్శంగా, ప్రజాసేవకు నిదర్శనంగా నిలిచిన దివంగత మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్ మృతి పట్ల ఉప సర్పంచుల ఫోరం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఉప సర్పంచుల ఫోరం రఘునాథపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల బాలరాజు



ఆధ్వర్యంలో శనివారం అజయ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు శిరీష వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు శ్రీవాణి కుమార్, మండల కార్యదర్శి సరిత మల్లేష్ యాదవ్, సలహాదారులు శ్రీనివాస్ గౌడ్, ఆరూరి కుమార్, చింత నరేష్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖలోనే కొనసాగనున్న పాలిటెక్నిక్‌లు

మొదటిపేజీ తరువాయి..

మారుస్తూ ప్రభుత్వం జీవో 97ను విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం స్కిల్స్ యూనివర్సిటీ, ఏటీసీలు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చారు. అయితే, పాలిటెక్నిక్ విద్య ఆధునికీకరణ, విద్యార్థుల విద్యా, కెరీర్ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ఆగస్టు 24న ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు తాజాగా పాత




జీవోకు సవరణలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సవరించిన ఉత్తర్వుల ప్రకారం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు రెండూ ఇకపై విద్యాశాఖ(ఉన్నత విద్య) పరిపాలనా నియంత్రణలో పనిచేయనున్నాయి. పారిశ్రామిక శిక్షణ సంస్థలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు యథావిధిగా 'శక్తి' శాఖ ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. అయితే వీటి కరిక్యులమ్ నియంత్రణ మాత్రం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో ఉంటుంది. అకడమిక్ ప్రోగ్రామ్స్ మరింత విస్తరించేందుకు ఏఐసీటీఈ, ఇతర సంబంధిత సంస్థల నుంచి అవసరమైన అనుమతులు పొందేందుకు స్కిల్స్ యూనివర్సిటీ తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

సింగూరు ప్రాజెక్టు నుంచి జలసవ్వళ్ళు

మొదటిపేజీ తరువాయి..

మంజీరా బ్యారేజీకి నీటిని వదిలారు. ఆయా ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. సింగూరు ప్రాజెక్టు



పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 29 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 2.3 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టులోని రెండు గేట్లను ఎత్తి సుమారు 0.5 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేసినట్లు సమాచారం. ఈ నీరు మంజీరా బ్యారేజీకి చేరనుంది. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి ప్రాంతాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ బదిలీ

నూతన డైరెక్టర్ గా బలిరాం చిటికె నియామకం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూ ట్ ఆఫ్ మెడి క ల్ సైన్సెస్ (రిమ్స్) డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఎట్టకేలకు బ దిలీ అయ్యారు. గత కొన్ని రోజులుగా ఆదిలాబాద్ రిమ్స్ లో జరుగుతున్న వరు స ఘటనల దృష్ట్యా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ బది లీ అవుతారని, బదిలీ వేటు పడుతుందనిఊహాగానాలు వెల్లువెత్తుతున్న తరుణంలో అక స్మాత్తుగా ఉన్నతాధికా రులు ఊహించిన విదంగానే జై సింగ్ రాథోడ్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చే శారు.పరిపాలనా కారణాల దృష్ట్యా, ప్రభుత్వంసంగారెడ్డి జి.ఎం.సి.కి చెందిన ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్, డాక్టర్ బలి రామ్ చికెను ఆదిలాబాద్ రిమ్స్ ఇన్చార్జ్ డైరెక్టర్ గా నియమిస్తూ, ఆదిలాబాద్ రి మ్స్ ఇన్ చార్జ్ డైరెక్టర్ విధు ల నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ అయి న డాక్టర్ ఆర్. జై సింగ్ ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రిమ్స్ ఇంచార్జి డైరెక్టర్ ఆదిలాబాద్, డాక్ట ర్.రాథోడ్ జై సింగ్, ఆర్థోపెడి క్స్ ప్రొఫెసర్, ఆదిలాబాద్ యొక్క ఇంచార్జ్ డైరెక్టర్ బా ధ్యతల నుండి రిలీఫ్ అయి నందున, డాక్టర్. సుప్రి య, నాగర్ కర్నూల్ జి జి ఎచ్, నాగర్ కర్నూల్లోని ఇంచార్జి సూపరింటెండెంట్ గా నియ మించబడ్డారు. డా.సుప్రియ ఓబీజీ, జీఎంసీ, నాగర్ క ర్నూల్ ప్రొఫెసర్ గా కొనసా గుతారు.ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విధుల నుండి రిలీవ్ చేస్తూ, రిమ్స్, ఆదిలాబాద్ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్ లకావత్, ఆర్థోపెడి క్స్ ప్రొఫెసర్, జిఎంసి, కెబి ఆసిఫాబాద్, ను జిఎంసి, కెబి ఆసిఫాబాద్ నియమిం చారు. ఆయన రిలీవ్ అయి న ఫలితంగా, డాక్టర్ జి. శ్రీల క్ష్మి, జిఎంసి, కెబి ఆసిఫాబా ద్ పాథాలజీ ప్రొఫెసర్, జి ఎంసి, కెబి ఆసిఫాబాద్ ఇ న్చార్జ్ ప్రిన్సిపాల్ గా నియ మించబడ్డారు.ఈ ఉత్తర్వు లు తక్షణమే అమలులోకి వస్తాయని,తదుపరి ఉత్త ర్వులు వచ్చేవరకు హైదరా బాద్ వైద్య విద్యా సంచాల కులు తదనుగుణంగా అవ సరమై న చర్యలు తీసుకు ని, పాటించినట్లు ప్రభు త్వా నికి నివేదించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రి ష్టినా జెడ్.చొంగు తెలిపారు.

రాష్ట్రంలో క్యాన్సర్‌ను నోటిపై చేస్తున్నాం



మొదటిపేజీ తరువాయి..

ఎగుమతి చేసేలా ఆహారం ఉంది కానీ పౌష్టికాహారం లేదన్నారు. ఇందిరా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1965లోనే ఐడీపీఎల్‌ని ఇక్కడ ప్రారంభించడం వల్లే హైదరాబాద్‌లో ఫార్మా పరిశ్రమ పుంజుకుంది. ఇప్పటికీ రాణిస్తోంది. ఇప్పుడున్న రెడ్డి ల్యాబ్స్, ఎల్‌వోఎల్ సంస్థ అధిపతులు ఒకప్పుడు ఐడీపీఎల్‌లో ఉద్యోగులు. దేశంలోనే 40 శాతం బల్క్ డ్రగ్స్ తెలంగాణ రాష్ట్రం నుంచే ఎక్స్‌పోర్ట్స్ జరుగుతున్నాయి. గ్లోబల్ కంపెనీలు అన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏ రాష్ట్రం పోటీపడనంతగా వేగంగా తెలంగాణ దూసుకెళ్తోందని అన్నారు. పక్క రాష్ట్రాల్లో ఉన్నట్లు విధానపరమైన గందరగోళం తెలంగాణలో లేదని విమర్శించారు. జనవరి తర్వాత హైదరాబాద్‌లో టాప్ విదేశీ యూనివర్సిటీలు తమ క్యాంపస్‌లను ప్రారంభిస్తాయమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేంద్రం టెండర్లు పిలిచిందని పేర్కొన్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ధైర్యంగా ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టవచ్చని సీఎం భరోసానిచ్చారు.

అక్రమ హౌస్ అరెస్టులతో బీజేపీని ఆపలేరు..

మొదటిపేజీ తరువాయి..

గృహనిర్బంధంలో ఉంచడంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ హాజరవుతున్న 'భారత్ సమ్మిట్' రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే సదస్సు ఎంతమాత్రం కాదని, ఇది కేవలం భారతదేశ అంతర్గత రాజకీయ పరిస్థితులపై విదేశీయులను పిలిపించి చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ పెట్టిన కార్యక్రమమని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర కష్టాల్లో ఉన్నా పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం, ప్రజల సొమ్మును వెచ్చించి ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయడం దారుణమన్నారు. భారతదేశంపై, ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రభుత్వంపై ప్రపంచానికి తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ సదస్సు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

ఈ సదస్సుకు విదేశాల నుంచి వచ్చిన వారిలో సగానికి పైగా గతంలో భారతదేశ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిన వారే ఉన్నారని రాంచందర్ రావు గారు స్పష్టం చేశారు. భారతదేశానికి, ప్రధాని మోదీ గారికి వ్యతిరేకంగా ఐదు వ్యాసాలు రాసిన నార్వే జర్నలిస్టు హెల్లె లింగ్ వీసాను 10 నిమిషాల ముందు రద్దు చేశారంటూ ఆమె ట్విట్టర్‌లో పోస్ట్ చేశారని ప్రస్తావిస్తూ.. దేశ వ్యతిరేక రాతలు రాసే వారిని ఈ సదస్సుకు ఎందుకు ఆహ్వానించారని ప్రశ్నించారు. గతంలో రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లి భారతదేశ ఆర్థిక వ్యవస్థను 'డెడ్ ఎకానమీ' అంటూ అవమానించారని, ఇప్పుడు ఏకంగా విదేశీయులను మన గడ్డపైకి తీసుకొచ్చి భారతదేశంపై విషం చిమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మన దేశ ప్రజాస్వామ్యంలో అంతర్గత రాజకీయ అంశాలపై మనమందరం చర్చించుకోవచ్చు, విమర్శించుకోవచ్చు కానీ, విదేశీ శక్తులను తీసుకొచ్చి దేశ ప్రతిష్టను దెబ్బతీయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ సదస్సును స్పాన్సర్ చేస్తున్న 'ప్రోగ్రెసివ్ అలయన్స్' సంస్థ గతంలో బంగ్లాదేశ్, నేపాల్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో విద్యార్థుల సమ్మెలు, ఆందోళనలను ప్రేరేపించి, అక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చివేసేలా 'రెజీమ్



చేంజ్' కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు. అలాంటి ప్రమాదకర సంస్థతో కలిసి రాహుల్ గాంధీ సమావేశం నిర్వహించడాన్ని బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తే తమకు అభ్యంతరం లేదని, కానీ భారత వ్యతిరేక వాణిని వినిపిస్తే మాత్రం అడ్డుకుని తీరుతామని తేల్చిచెప్పారు.

తెలంగాణ సొమ్ముతో పర్యటనలు

మొదటిపేజీ తరువాయి..

విమర్శలు చేశారు. హామీలు, డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్‌లోని అంశాలను కూడా ప్రస్తావించారు. బీసీలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించి, మూడేళ్లలో రూ.5 వేల కోట్ల కంటే తక్కువే ఇచ్చారని ఆరోపించారు. బీసీలకు విద్య, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదని ఆక్షేపించారు. ఎస్సీ, ఎస్టీ పేద కుటుంబాలకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు అందిస్తామన్న హామీతోపాటు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 31 శాతం రిజర్వేషన్ల అమలు కూడా ముందుకు సాగలేదని కేటీఆర్ విమర్శించారు. యూత్ డిక్లరేషన్‌లో భాగంగా 365 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, ఇప్పటివరకు 10 వేల ఉద్యోగాలే ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. రాజీవ్ యువ వికాసం, ఐదు లక్షల విద్యా భరోసా కార్డుల హామీల అమల్లో సాధించింది శూన్యమని ఆక్షేపించారు. మైనార్టీలకు బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించి రూ.1000 కోట్లలోపే ఖర్చు చేశారని విమర్శించారు. ఇలా నెరవేర్చిన హామీల జాబితా, తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహం గాథలాగే అంతులేనిదంటూ కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 బడ్జెట్ల పనితీరును సమీక్షించి, వారిని జవాబుదారీ చేయాలని రాహుల్ గాంధీకి హరీశ్‌రావు సూచించారు. కేవలం బడ్జెట్ ప్రకటనలు మాత్రమే కాదని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పేద కుటుంబాలు, భూమి లేని వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత ప్రయోజనాల కోసం ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు.

హక్కులపై మోదీని నిలదీయాలి

968 టీఎంసీల గోదావరి జలాలపై అడగండి

కేంద్రం నుంచి స్పష్టమైన హామీలు సాధించాలి

మౌనంగా వస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారు

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడితే ఊరుకోం

లేదంటే మారో భారీ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం

గోదావరి–కావేరి అలైన్‌మెంట్ మార్చితే ఊరుకోం

సీఎంకు మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

సీఎం రేవంత్ దిల్లీ పర్యటన నేపథ్యంలో సూచన

హైదారాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల దిల్లీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర నీటి ప్రయోజనాల పరిరక్షణపై రాజకీయం వేడెక్కింది. రాష్ట్రానికి చట్టబద్ధంగా దక్కాల్సిన 968 టీఎంసీల గోదావరి జలాల హక్కులపై ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని, కేంద్రం నుంచి స్పష్టమైన హామీలు సాధించాలని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం దిల్లీ వెళ్తున్న సందర్భంగా వారు రాష్ట్ర హక్కుల కోసం పోరాడతారా లేక తల దించుకుని వస్తరా అనేది చూడాలన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన పలు కీలక డిమాండ్లను తెరపైకి తెస్తూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రాలజీ సహా కీలక అనుమతులు పూర్తయిన సమ్మక్క–సారక్క ప్రాజెక్టు డీపీఆర్‌ను కొత్త మార్గదర్శకాల పేరుతో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వెనక్కి పంపడం రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలిపెట్టు లాంటిదని హరీష్ రావు మండిపడ్డారు. కేవలం టీఏసీ (టీఏసీ) అనుమతి మాత్రమే రావాల్సిన దశలో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గోదావరి–కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టును మొదట ఇచ్చంపల్లిని ప్రతిపాదించగా ఆ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒత్తిడి మేరకు పోలవరం–బనకచర్ల అలైన్‌మెంట్‌కు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏపీకి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా,తెలంగాణకు దక్కాల్సిన వాటాను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. గోదావరి నుంచి కావేరికి తరలించే



148 టీఎంసీల నీటిలో తెలంగాణకు 50 శాతం (75 టీఎంసీలు) వాటాను దక్కించుకోవాలని, ఇచ్చంపల్లి నుంచే ఈ ప్రాజెక్టును చేపట్టాలని స్పష్టం చేశారు. తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన అన్ని ప్రాజెక్టులకు తక్షణమే కేంద్రం నుంచి అనుమతులు సాధించాలి. పాత మార్గదర్శకాల ప్రకారమే సమ్మక్క–సారక్క ప్రాజెక్టు డీపీ ఆర్ ను ఆమోదించి వెంటనే టీఏసీ అనుమతి ఇప్పించాలి. గోదావరి–కావేరి అనుసంధాన ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచే చేపట్టాలి.ఈ ప్రాజెక్టులో తెలంగాణకు రావాల్సిన 75 టీఎంసీల వాటాను ఖరారు చేయాలి. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే పోలవరం–బనకచర్ల అలైన్‌మెంట్ మార్పును తీవ్రంగా వ్యతిరేకించాలి.తెలంగాణ నీటి హక్కుల విషయంలో కేంద్రం వద్ద గట్టిగా వాదన వినిపించకుండా మౌనంగా వెనుదిరిగితే రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని హరీష్ రావు హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాక్షేత్రంలో మరో భారీ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు.

భారత్ సమ్మిట్ పేరుతో దేశానికి అవమానం

హైదారాబాద్, నవంబర్ 14(ప్రజాజ్యోతి): స్వేచ్ఛ బ్యూరో: భారత్ సమ్మిట్ పూర్తిగా విఫలమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమ్మిట్ మధ్యలోనే వెళ్లిపోయారని, దేశ ప్రజలే కాకుండా విదేశాలు సైతం కాంగ్రెస్ పార్టీని పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. దేశంలో ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాలని, అంతేకానీ విదేశాల ముందు దేశ ప్రతిష్టను దిగజార్చడం దేశద్రోహంతో సమానమని మండిపడ్డారు. తెలంగాణ గడ్డ దేశభక్తులకు, పోరాట యోధులకు వేదిక అని పేర్కొన్న బండి సంజయ్.. భారత్ వ్యతిరేక శక్తులతో కలిసి రాష్ట్ర పవిత్రతను అపవిత్రం చేశారని ఆరోపించారు. భారత్ సమ్మిట్ పేరుతో కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ప్రతిష్ఠను పణంగా పెట్టిందని విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకే కుటుంబం దశాబ్దాలపాటు దేశాన్ని పాలించడం ప్రజాస్వామ్యమా? ఒకే కుటుంబం పార్టీని తన చెప్పుచేతల్లో పెట్టుకోవడమే రాహుల్ మార్క్ ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగ హక్కులను కాలరాసిన కాంగ్రెస్ పాలనలో ఫాసిజం కనిపించలేదా? 3 వేల మంది సిక్కులను ఊచకోత కోసినప్పుడు ఫాసిజం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. 2014 ఎన్నికల్లో బీజేపీ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ వద్ద ఆధారాలుంటే అప్పుడే ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. కోర్టుకు వెళ్లి ఎందుకు పోరాటం చేయలేదని నిలదీశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. భారత్ సమ్మిట్‌లో కౌలు రైతుల స్టాల్ ఏర్పాటు చేయడాన్ని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను మూడేళ్లుగా ఎందుకు అమలు చేయలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు. భారత్ సమ్మిట్ పేరుతో అంతర్జాతీయ వేదికపై దేశ అంతర్గత రాజకీయ అంశాలను ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ వైఖరిని బయటపెట్టుకుందని బండి సంజయ్ విమర్శించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

గిరిబాబు ఇక లేరు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పడ్డ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. 1943 జూన్ 8న ప్రకాశం జిల్లాలో జన్మించిన గిరిబాబు, సినిమాలపై ఉన్న మక్కువతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ప్రతినాయకుడిగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత తనదైన విలనిజంతో వెండితెరపై చెరగని ముద్ర వేశారు. కేవలం నటనకే పరిమితం కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా తన సత్తా చాటుకోవడం గిరిబాబు ప్రత్యేకత. దాదాపు 50



ఏళ్ల సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఆయన ఏకంగా 600కు పైగా చిత్రాల్లో నటించడం విశేషం. క్రూరమైన విలన్ పాత్రల నుంచి కడుపుబ్బ నవ్వించే కామెడీ పాత్రల వరకు, ఆపై బరువైన తండ్రి, తాతయ్య పాత్రల వరకు ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోయేవారు. ఐదు దశాబ్దాల పాటు తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న గిరిబాబు మరణం టాలీవుడ్‌కు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సినీ లోకం నివాళులర్పిస్తోంది. చిన్నతనం నుంచే నాటకాలంటే ప్రాణం పెట్టే గిరిబాబు, చదువుకునే రోజుల్లోనే ఎన్నో నాటకాల్లో నటించి తన ప్రతిభకు పదును పెట్టుకున్నారు. హీరో అవ్వాలనే కలతో మద్రాసు వెళ్లిన ఆయనకు, 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంలో విలన్‌గా అవకాశం దక్కింది. ఆ పాత్రలో ఆయన నటన ఎంతగా ఆకట్టుకుందంటే, ఆ సినిమా రిలీజ్ కాకముందే ఏకంగా ఏడు సినిమాల్లో అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. కెరీర్ తొలినాళ్లలో మద్రాసులో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న రోజుల్లో, నటుడు మోహన్ బాబు గిరిబాబుకు అత్యంత ఆప్తమిత్రుడిగా ఉండేవారు. 1969 ప్రాంతంలో వీరిద్దరూ చెరో రూ. 20 చొప్పున వేసుకుని నెలకు రూ. 40 అద్దె ఉండే ఒకే గదిలో కలిసి ఉంటూ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ఆ కష్టాల నుంచే ఇద్దరూ తెలుగు చిత్రసీమలో తిరుగులేని నటులుగా ఎదిగారు.తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో దాదాపు 100 సినిమాల్లో హీరోగా, 300 చిత్రాల్లో క్రూరమైన విలన్‌గా మెప్పించిన గిరిబాబులోని హాస్య కోణాన్ని దర్శకుడు కోడి రామకృష్ణ గుర్తించారు. ఆయన తెరకెక్కించిన 'దొంగోడు వచ్చాడు' సినిమాతో గిరిబాబు పూర్తిస్థాయి హాస్య నటుడిగా మారి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. మరోవైపు, సూపర్ స్టార్ కృష్ణతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉండేది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఏకంగా 150కి పైగా సినిమాలు వచ్చాయి. ముఖ్యంగా అడవి నేపథ్యంలో సాగే సాహస చిత్రాలు, కౌబాయ్ సినిమాల్లో వీరిద్దరి జోడీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. కేవలం నటనకే పరిమితం కాకుండా 1977లో మిత్రుడితో కలిసి నిర్మాణ సంస్థ స్థాపించి 'దేవతలారా దీవించండి' చిత్రంతో నిర్మాతగా మారి తొలి ప్రయత్నంలోనే ఘన విజయం అందుకున్నారు. ఆ తర్వాత కృష్ణతో కలిసి నిర్మించిన 'సింహగర్జన', 'మెరుపు దాడి' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించాయి. అంతేకాకుండా 'చందన' (1974), 'ఇంద్రజిత్' (1990), 'నీ సుఖమే నే కోరుతున్నా' (2008) చిత్రాలకు దర్శకత్వం వహించడంతో పాటు 'మెరుపు దాడి' వంటి విజయవంతమైన సినిమాలకు కథను కూడా అందించారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన విశిష్ట సేవలకు గాను 2021లో సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్స్ వేదికపై 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు'తో సత్కరించబడ్డారు. నేడు ఆయన కుమారుడు రఘుబాబు కూడా టాలీవుడ్‌లో అగ్రశ్రేణి కమెడియన్‌గా రాణిస్తూ తండ్రి కళా వారసత్వాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. గిరిబాబు నిష్క్రమణతో తెలుగు చిత్రసీమ ఒక అద్భుతమైన బహుముఖ ప్రజ్ఞాశాలిని కోల్పోయింది.

రాహుల్ చెప్పేవన్నీ కట్టుకథలే..

మొదటిపేజీ తరువాయి..

ఆరోపణలను తోసిపుచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దసరా పండుగ సమయంలో జానపద కళాకారులు వివిధ వేషధారణలో ఇళ్లకు వస్తూ, హాస్యం కోసం నమ్మశక్యం కాని కల్లబొల్లి కబుర్లు, భారీ గొప్పలు చెప్తుంటారని.. రాహుల్ కూడా సేమ్ టు సేమ్ అని ఎద్దేవా



చేశారు. రాహుల్ గాంధీ చేసే నిరాధారమైన, విడ్డూరమైన ఆరోపణలు వింటుంటే ఆయన ఎంతో హాస్యాస్పదమైన, నమ్మలేని కట్టుకథలు అల్లుతున్నారని అర్థమవుతోందని కిషన్ రెడ్డి అన్నారు.ప్రధాని మోదీ తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారంటూ రాహుల్ గాంధీ చేసిన తాజా ఆరోపణ అత్యంత విడ్డూరంగా, వింతగా ఉందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసలు రాహుల్ గాంధీకి ఇలాంటి ఆలోచనలు ఎక్కడి నుంచి వస్తున్నాయని, ఆయన అంతులేని ఊహాశక్తికి మూలం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించడానికి ముందు, ఆ సమయంలో ఇందిరా గాంధీ అనుసరించిన కఠిన వైఖరిని, విచ్చలవిడిగా జరిపిన ఫోన్ ట్యాపింగ్‌ల గురించి ఆమె గొప్పగా చెప్పుకున్న విషయాలే రాహుల్ గాంధీకి ఇలాంటి ఆలోచనలకు ప్రేరణ అయి ఉండవచ్చని కిషన్ రెడ్డి తన పోస్టులో విమర్శించారు. నాటి ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటూ, ఇప్పుడు ఆధారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967